TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ


https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 15 ప్రింటర్ : గుండూర్ శ్యామ్. శనివారం 29 నవంబర్ 2025 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

## 'నయా భారత్' ఎవరికీ తలవంచదు

**ఉడిపి :** నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, దేశ పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత, ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా నిర్లిప్తంగా ఉండేవని విమర్శించారు. "ఆపరేషన్ సుదర్శన్ చక్ర" దేశానికి 'భద్రత వలయాన్ని' అందిస్తుందని, ఎవరైనా శత్రువులు భారత్‌పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, వారిని సర్వనాశనం చేస్తుందని అన్నారు. కర్ణాటకలోని ఉడిపిలో జరిగిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది ఎర్రకోట నుంచి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, ప్రధాని మోదీ 'సుదర్శన చక్ర మిషన్'?ను ప్రకటించారు. రానున్న దశాబ్దకాలంలో భారత జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మిషన్?ను ప్రారంభించామని స్పష్టం చేశారు. కాగా, ఉడిపిలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, "శ్రీకృష్ణుడు యుద్ధభూమిలో గీతా ప్రబోధం చేశాడు. శాంతి, సత్యాన్ని పునరుద్ధరించడానికి దుర్మార్గులైన శత్రువులను అంతం చేయడం ముఖ్యమని భగవద్గీత మనకు బోధిస్తుంది. ఇది జాతీయ భద్రత విధానానికి చెందిన సారాంశం. మనం వసుధైవ కుటుంబం అని నమ్ముతాం. 'ధర్మో రక్షతి రక్షితః' అనే మంత్రాన్ని పఠిస్తాం. అందుకే ఎర్రకోట నుంచి మేము శ్రీకృష్ణుని సందేశంతో మిషన్ సుదర్శన చక్రను ప్రకటించాం. దీని ద్వారా శత్రువులు మన




దేశంలో చొరబడకుండా భద్రతా వలయాన్ని నిర్మించాం. ఒకవేళ శత్రువు దాడి చేయడానికి ధైర్యం చేస్తే, మన సుదర్శన చక్రం వారిని నాశనం చేస్తుంది" అని అన్నారు. పాక్ ముష్కరులు పహల్గాం దాడి చేసిన తర్వాత, ప్రతీకారం తీర్చుకోవాలనే దృఢ సంకల్పంతో మన దేశం ఆపరేషన్ సిందూర్ చేపట్టిందని మోదీ పేర్కొన్నారు. "పహల్గాం ఉగ్రదాడిలో మన కర్ణాటకకు చెందిన సోదరులు, సోదరీమణులు బాధితులయ్యారు. మునుపటి ప్రభుత్వాలు ఉగ్రదాడుల తర్వాత ఎలాంటి ప్రతీకార దాడులు చేయలేదు. కానీ ఇది సరికొత్త భారతదేశం. శాంతిని ఎలా స్థాపించాలో, దానిని ఎలా కాపాడాలో మాకు తెలుసు. అందుకే మా ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీనిని దేశం మొత్తం చూసింది" అని మోదీ పేర్కొన్నారు. పాక్? ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్?లోని పహల్గాంలోకి చొరబడి హిందూ పురుషులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. దీనితో భారత్? మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్?, పీవోకేల్లోని ఉగ్రస్థావరాను మట్టుబెట్టి, అనేక మంది ముష్కరులను హతమార్చిన విషయం తెలిసిందే. ఇక, కర్ణాటకలో చేపట్టిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో విద్యార్థులు, సాధువులు, పండితులు, వివిధ రంగాలకు చెందిన పౌరులు సహా లక్ష మందికి పైగా పాల్గొన్నారు. వీరందరూ భగవద్గీతను పారాయణం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కృష్ణమందిర ముందున్న సువర్ణ తీర్థ మండపాన్ని ప్రారంభించారు. పవిత్రమైన కనకన కిండి (కిటికీ ) కోసం బంగారు కవచాన్ని అంకితం చేశారు. వాస్తవానికి ఈ కిటికీ ద్వారానే కనకదాసు నేరుగా శ్రీకృష్ణుని దివ్యదర్శనం చూశాడని భక్తులు నమ్మకం.

## రాష్ట్రాల అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు

**హైదరాబాద్, నవంబరు28 :** కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన ముసాయిదా బిల్లుపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని మండిపడ్డారు. (శుక్రవారం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో సెంట్రల్ డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు-2025 రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు మంత్రి తుమ్మలవిత్తన ముసాయిదా బిల్లుపై సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకపోతే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విత్తన ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. జిల్లాల వారీగా రైతు సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులు అభిప్రాయ సేకరణ చేయాలని ఆదేశించారు. పంట నష్ట పరిహారం విషయంలో విత్తన ముసాయిదా బిల్లులో స్పష్టత లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన కేంద్ర ముసాయిదా విత్తన బిల్లుపై అభ్యంతరాలు, తెలుపుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.



## దీక్ష పేరుతో నాటకం కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదు

**హైదరాబాద్, నవంబర్ 28:** తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్షపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటి అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చా రని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో నూకలు చెల్లిపోయాయని కేసీఆర్ భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు.



రిజర్వేషన్ల పెంపు కోసం అడ్డు పడుతోంది బీజేపీ అని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. తెలంగాణకు రండి. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావో యిస్టులు తెలం గాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండి పడ్డారు. మతా ల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

## కమ్ముకున్న మంచు దుప్పటి చలి పులితో వణుకుతున్న గ్రామాలు



**హైదరాబాద్:** చలిపులితో గ్రామాలు వణికి పోతున్నాయి. దీనికి తోడు తెల్లవారుజాము నుంచి పొగ మంచు కమ్మేయడంతో వాహనాల రాకపో కలకు ఇబ్బందిగా మారింది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో శుక్రవారం ఉద యం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు పొగ మంచు కమ్మి వేయడంతో వాహ నదారులు లైట్లు వేసుకొని ముందుకు సాగా రు. దట్టమైన పొగ మంచు ఏర్పడడంతో రోడ్డుపై వాహనాలకు ఎంతో ఇబ్బందిగా మారింది. రాయపోల్ మండల కేంద్రం నుం చి దౌల్తాబాద్ వరకు పొగ మంచు రావడంతో వాహనాలు ఎదురెదురు కనిపించకుండా పోయాయి. ఉదయం 5 గంటలకు రాయపోల్ నుంచి తిమ్మక్కపల్లి వరకు చాలామంది యువకులు మార్నింగ్ వాకింగ్ చేస్తుంటారు. అయితే పొగ మంచు వల్ల మార్నింగ్ వాకర్స్ కు కూడా ఇబ్బందిగా మారింది. వారు సెల్ ఫోన్ లైట్ ద్వారా మార్నింగ్ వాకింగ్ చేయడం కనిపించింది. పొగ మంచుతోపాటు చలి విపరీతంగా పెరగడంతో గ్రామాల్లో వృద్ధులు, పిల్లలు చలితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చలి మంటలు కాపు కొని ఉపశమనం పొందుతున్నారు.

## గాలి కాలుష్యంపై మోదీ మౌనం ఎందుకు



**ఢిల్లీ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో నెలకొన్న గాలి కాలుష్యంపై చర్చించాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గాలి కాలుష్యంపై కేంద్రానికి ఎలాంటి అప్రమత్తత, ప్రణాళిక, జవాబుదారీతనం లేదని ఆరోపించారు. ఇలాంటి హెల్త్ ఎమర్జెన్సీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. డిసెంబర్? 1న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొంత మంది తల్లులతో మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ ఎక్స్? వేదికగా పోస్ట్ చేశారు. నేను కలిసిన ప్రతీ తల్లీ ఒకటే మాట చెబుతోంది. మా పిల్లలు విషపూరిత గాలిని పీలుస్తూ పెరుగుతున్నా రని బాధపడుతున్నారు. దీనిపై వారంతా అలసిపోయి భయపడుతున్నారు. పిల్లలు మన ముందే ఇబ్బందులకు గురవతున్నారు. అయినా ప్రధాని మోదీ ఎలా నిశబ్దంగా ఉండగలుగుతున్నారు? అసలు ప్రభుత్వం ఎందుకు అప్రమత్త, ప్రణాళిక, జవాబుదారీతనం చూపించడం లేదు? తక్షణమే గాలి కాలుష్యంపై సమగ్రంగా పార్లమెంట్?లో చర్చించాలి. ఈ హెల్త్ ఎమర్జెన్సీని కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలి. మన పిల్లలకు ఎలాంటి సాకులు, అడ్డంకులు లేకుండా స్వచ్ఛమైన గాలి అందించాలి. ప్రతి ఒక్కరు గాలి కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఢిల్లీలో ఉంటున్న నిరుపేద వ్యక్తి నుంచి ధనికుల వరకు అందరూ దీని బారిన పడుతున్నారు. నేను కూడా మీరు పీల్చే గాలినే పీలుస్తున్నాను. నా మేనకోడలు, మేనల్లుడు కూడా ఇదే గాలిని పీలుస్తూ పెరిగారు. దీని నుంచి మీరు తప్పించుకునేందుకు మరో మార్గం లేదు. ఢిల్లీలో కాలుష్యానికి దాని వల్ల ప్రయోజనం పొందే వారు ఉండడమే కారణం. సరిగ్గా చెప్పాలంటే వారు మీకంటే చాలా శక్తమంతమైనవారు.

## కొత్త రికార్డ్ సృష్టించిన కోకాపేట - ఎకరం రూ.151.25 కోట్లు



**రంగారెడ్డి జిల్లా :** గండిపేట మండలంలోని కోకాపేట భూములు ఈ-వేలంలో రికార్డు ధర పలికాయి. ఎకరం ధర ఏకంగా రూ.151.25 కోట్లకు చేరింది. ప్లాట్? నంబర్? 15, 16 కలిపి మొత్తం 9.06 ఎకరాల భూమికి వేలం నిర్వహించారు. 15వ నంబర్ ప్లాట్(4.03 ఎకరాలు) లో ఎకరం రూ.151.25 కోట్లు, 16వ నంబర్? ప్లాట్(5.03 ఎకరాలు)?లో ఎకరానికి రూ.147.5 కోట్ల ధర లభించింది. తద్వారా సర్కారు ఖజానాకు రూ.1353 కోట్ల ఆదాయం సమకూరనుంది. హెచ్ఎండీఏ ఈ-వేలంలో ప్రారంభ ధరను రూ. 99 కోట్లుగా పేర్కొంది. హెచ్ఎండీఏ ప్లాట్ల వేలం : 15వ నంబర్ ప్లాట్‌లో 4.03 ఎకరాల భూమిని లక్ష్మీనారయణ కంపెనీ దక్కించుకోగా, ప్లాట్ నెం 16లోని 5.03 ఎకరాల భూమిని గోద్రేజ్ ప్రాపర్టీస్ సొంతం చేసుకుంది. కోకాపేట నియోపోలిస్?లో హెచ్?ఎండీఏ లేఅవుట్?లో ప్లాట్ల భూముల వేలాన్ని ఆన్?లైన్?లో నిర్వహించారు. ఈ నెల 24వ తేదీన ఇదే లేఅవుట్?లోని 18వ ప్లాట్?లో ఎకరా భూమి రూ.137.25 కోట్లుగా ధర పలికిన విషయం తెలిసిందే. 4 రోజుల వ్యవధిలోనే మరోసారి నిర్వహించిన ఈ-వేలంలో అదే లేఅవుట్?లో ఎకరా ధర రూ.14 కోట్లు అధికంగా 151.25 కోట్లుగా పలకడం గమనార్హం. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన వేలం సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. పోటీ ఉండటంతో బిడ్డర్లు భూమి ధరను పెంచుకుంటూ వెళ్లారు. చివరికి అత్యధిక ధర (రూ.151.25 కోట్లు, రూ.147.5 కోట్లు) వేసిన వాళ్లకు భూములు దక్కాయి. నియోపోలిస్?లోనే 19, 20 నంబరు ప్లాట్లలో మరో 8 ఎకరాల భూములకు వేలం నిర్వహించేందుకు హెచ్ఎండీఏ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబరు 3వ తేదీన ఈ రెండు ప్లాట్లలో ఉన్న భూములకు అధికారులు ఈ వేలం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కోకాపేట నియోపోలిస్‌లోని సర్వే నంబరు 239, 240లో 16 నుంచి 19 ప్లాట్లు కలిపి మొత్తం 27 ఎకరాలను సర్కారు వేలానికి పెట్టింది. ఈ సారి ఎకరం రూ.150 కోట్లకుపైనే పలుకుతుందని భావించిన వారి అంచనాలు నిజమయ్యాయి.

## అది నన్ను చాలా ఇంప్రెస్ చేసింది

**అమరావతి, నవంబర్ 28:**




ఆహార భద్రత కోసం ఆలోచిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు మౌళిక సదుపాయాలు కల్పించి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాజధా నిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాల యాలకు కేంద్ర మంత్రి నిర్మల, సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ. పండ్లు, కూరగాయల హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు బ్యాంకులు సహకరిం చాలన్నారు. ఆహార అనుబంధ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తు రాజధాని అమరావతి నిర్మాణాన్ని భుజాలపై మోస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి అంతా గర్వపడాలని కేంద్రమంత్రి తెలిపారు. అనుకున్నట్లే అమరావతి అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. భూ త్యాగాలు చేసిన రైతులకు ఎలాంటి బ్యాంకింగ్ ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. బ్యాంకు రీజనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయటం కాదని..ఆస్ట్రోఫిజిక్స్ వంటి కోర్ స్కిన్స్ కాన్సెప్ట్‌ను అందిపుచ్చుకునే రాజధానిగా అమరావతి అవతరిస్తోందన్నారు. ఐఐఏతో చేసుకున్న ఒప్పందం ఈ ప్రాంత ప్రజల సైన్స్ పరిజ్ఞానానికి అద్దం పడుతుందని చెప్పుకొచ్చారు. కుటుంబంలో 3, 4 తరాలు ఒకప్పుడు బెనారస్ వెళ్లి సైన్స్ చదవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ప్యూర్ సైన్స్ విషయంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్‌తో ఎంఓయూ కుదర్చుకోవడం.. తనను చాలా ఇంప్రెస్ చేసిందని.. టచ్ చేసిందన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ఎంత వేగంగా సాయం చేయాలో చేయండని ప్రధాని చెప్పారని కేంద్రమంత్రి తెలిపారు. ఆచార్య నాగార్జునుడి రసాయన శాస్త్ర పరిజ్ఞానం గురించి డిబేట్లో మాట్లాడుతున్నారంటే ఈ ప్రాంత గొప్పతనం అర్థమవుతోందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై స్టే విధించలేం

**హైదరాబాద్, నవంబరు28 :** పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని స్పష్టం చేసింది న్యాయస్థానం. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా అని పిటిషనర్‌ను ప్రశ్నించింది హైకోర్టు. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో- 46పై హైకోర్టులో (శుక్రవారం) విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది న్యాయస్థానం. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం..?? అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని కోరారు పిటిషనర్ న్యాయవాది. ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సబ్ కేటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది హైకోర్టు.



శనివారం,
నవంబర్ 29, 2025

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# నామినేషన్ సెంటర్లను తనిఖీ చేసిన

## - జిల్లా కలెక్టర్, పోలీస్ ఎస్పి



**తెల్కపల్లి, నవంబర్ 28 (నిజాయితి) :** పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ల స్వీకరణ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పాక్షికంగా జరిగేలా చూడాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణాపాటిల్ అన్నారు. తెలంగాణలో రెండవ సాధారణ ఎన్నికల నేపద్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణల ప్రక్రియన్ ఎన్నికల సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల రెండవ రోజైన శుక్రవారం తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి, తెలకపల్లి క్లస్టర్లలో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలకపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలకపల్లి, రాకొండ, రామ్ రెడ్డి పల్లి, కమ్మ రెడ్డి పల్లి దాసు పల్లి, గౌరెడ్డిపల్లి క్లస్టర్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో గౌరెడ్డిపల్లి, లక్నారం, గోలగుండం, గట్టునెల్లికుదురు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులను నామినేషన్ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రం ముందు ఫోటోతో ఓటర్ల జాబిదా అదే విధంగా గ్రామాల వార్డుల వారిగా రిజర్వేషన్ల జాబిదా అంటించాలన్నారు. నామినేషన్ కేం ద్రాలకు వంద మీటర్ల పరిదిలో ఎవరూ గుంపులుగా రాకుండా చూసుకో వాలని రిటర్నింగ్ అధికారితో పాటు సహాయక రిటర్నింగ్ అధికారులక పలు సలహాలు సూచనలు అందజేసారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎలకపల్లి మండల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలకపల్లి మండలంలోని 7 క్లస్టర్లలో 28 గ్రామ పంచాయతీల్లో 28 సర్పంచ్ ఎన్నికలు,260 వార్డులకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేలా అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పక్కగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, శనివారంతో మొదటి విడత ఎన్నికలకు ముగియనున్న నామినేషన్ల ప్రక్రియ అనంతరం నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ మాట్లాడుతూ.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన పారద ర్శకమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత పోలీసుల దేనని జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి సూచించారు. ఎన్నికల నియమా వళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా పని చేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు.ఎన్నికల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. ఎన్నికల ప్రక్రియను భంగ పరచాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజల కు ఎస్పి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జాకీర్ అలీ, ఎంపీడీవో తరుణ్, ఎంపీఓ వెంకటేష్, ఎంఈఓ శ్రీనివా సరెడ్డి, ఎస్సై నరేష్, కోటేశ్వరరావు, ఆయా గ్రామ పంచాయతీల రిటర్నింగ్ అధికారులు ఇతర శాఖల పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## - కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మర్రి



**నాగర్‌కర్నూల్, నవంబర్ 28 (నిజాయితి) :** స్థానిక సర్పంచ్ ఎన్నికల సంగ్రామం ఆరంభంలోనే పార్టీల సమీకరణలు విబిన్నంగా తెరపైకి వచ్చేస్తున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండల పరిధిలోని ఆకుమనేల్లికుదురు గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పార్టీ దెంది అనిల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు కొట్ర సత్యం రెడ్డి, గ్రామ యూత్ ప్రెసిడెంట్ వంగ బాలకృష్ణ గౌడ్, రైతు సంఘం లీడర్ వంజ లక్ష్మారెడ్డి, సోషల్ మీడియా మెంబర్ మంచాల అశోక్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఘనంగా పూలే వర్ధంతి

## - వినూత్నంగా అటెండర్ చే కార్యక్రమం



**కోదేరు, నవంబర్ 28 (నిజాయితి) :** నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతదేశ నిమ్న వర్గాల దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నర్సింలు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం క్రొత్త సాంప్రదాయంతో ఆదర్శవంతంగా పూలే అడుగుజాడలలో జరిగింది. కళాశాలలో ఆఫీస్ సబార్డినేట్ కాళ్ళ బాల్ నారాయణ (61,సం :) చే పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆఫీస్ సబార్డినేట్ కాళ్ల బాల్ నారాయణ గారు డిసెంబర్ 31 నాడు ఉద్యోగం నుండి పదవీ విరమణ పొందుచున్నారు. వారిచే ప్రిన్సిపాల్ గారు ఈ కార్యక్రమం చేయించడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు ప్రిన్సిపాల్ గారిని అభినందించారు.

# రాజ్యాంగం జోలికొస్తే ఎవ్వరినీ వదలం

## - డాక్టర్ అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీ జెయంయం జాతీయ అధ్యక్షులు.




**న్యూఢిల్లీ, నవంబర్ 28(నిజాయితి) :** జాతీయ మాలమహానాడు నేతృత్వంలో జంతర్ మంతర్ వద్ద తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అధ్యక్షతన జరిగిన రాజ్యాంగ హక్కుల సాధన సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని అద్దంకి దయాకర్ ప్రసంగించడం జరిగింది.ఢిల్లీ గడ్డపై సత్తా చాటిన మాలలు.నూతన పార్లమెంట్ కి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటు ముద్రించే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటోతో ఆర్బీఐ ముద్రించాలన్నారు. రాజ్యాంగ పరిరక్షకుడిగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పోరాడుతున్నారన్నారు. రాహుల్ గాంధీ స్ఫూర్తితో కులాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ రక్షణకు నడుం బిగించాలన్నారు. త్వరలోనే రాజ్యాంగ చైతన్య యాత్ర చేపడతామని అద్దంకి అన్నారు., రోస్టర్ విధానంతో మాలలకు అన్యాయం జరుగుతుందని గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మాలలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. మాలల హక్కుల కోసం అన్ని సంఘాలను కలుపుకొని ముందుకు వెళ్తాం అని అన్నారు. దేశంలో రాజ్యాంగంపై దాడి జరుగుతోంది. ఎస్సీ ఎస్టీ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలనిఆయన డిమాండు చేశారు.. తెలంగాణలో బీసీలకు 42 శాతం అంశానికి కోర్టులో రాజకీయ పార్టీలు మద్దతునివ్వాలని. వర్గీకరణతో వచ్చిన సమస్యలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లను కలిసి సమస్యలను పరిష్కరిస్తమన్నారు. మాలలు అంబేడ్కర్ వాదంతో ముందుకెళ్ళాలని, రాజ్యాంగ రక్షణే ధ్యేయంగా ఉండాలని, దళితుల మధ్య విద్వేషాలు పెంచే పని ఎవరు చేసిన సహించేది లేదని దయాకర్ అన్నారు. మాలలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఈసందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఖైరి రమేష్, తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సిద్దాంతుల కొండబాబు, మహారాష్ట్ర అధ్యక్షులు బత్తుల లింగం, నాయకులు హరికోట్ల రవి, డా. వివేక్, బంజార భారత్ అధ్యక్ష, కన్వీనర్ రవీందర్ నాయక్, ఆంగోత్ నాగమణి, అశోద భాస్కర్, అసాది పురుషోత్తం, గౌడెళ్ళి చంద్రశేఖర్, వెన్న రాజు, మేడి అంజయ్య, గోలి సైదులు, పలిగిరి కనకరాజు, పత్తి మహేందర్, బెంద మున్నయ్య, దర్పల్లి రాజు పాల్గొన్నారు

# ప్రతి గ్రామంలో పోటీ చేయాలి: విజయ రాములు



**అమరచింత,నవంబర్ 28 (నిజాయితి) :** జిల్లాలో సిపిఐ పార్టీ ఉన్న ప్రతి గ్రామంలో సర్పంచులు వార్డ్ మెంబర్లుగా ఎన్నికల్లో పోటీ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాముల పిలుపునిచ్చారు. అమరచింతలో సిపిఐ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అవకాశం ఉన్నచోట కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని పోటీ చేయవచ్చుని రాష్ట్ర పార్టీ తీర్మానించిందన్నారు.పార్టీ బలంగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ వార్డులన్నింటికీ పోటీ చేయాలని బలహీనంగా ఉన్నచోట కనీసం వార్డులకైనా పోటీ చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరగనున్న రేవల్లి ఏదుల గోపాల్పేట గణపురం పెద్దమందడి మండలాల్లో నామినేషన్లు ప్రారంభమయ్యాయని ఆ మండలంలో పార్టీ ఉన్నచోట అభ్యర్థులుపోటీ చేయాలన్నారు. రెండు విడత ఆత్మకూరు అమరచింత మండలాలు మూడో విడతలో తక్కిన మండలంలో ఎన్నికలు జరుగుతాయి అన్నారు. గ్రామ పార్టీ శాఖలు సమావేశాలు పెట్టుకొని పోటీకి సిద్ధం కావాలని కోరారు. మండల కార్యదర్శి అబ్రహం, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల నేతలు పాల్గొన్నారు

# బెడిసి కొట్టిన వీరన్న స్కెచ్.. నిందితులను పట్టించిన బొలెరో

## - కేసు వివరాలు వెల్లడిస్తున్న గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**గద్వాల, నవంబర్ 28 (నిజాయితి) :** బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మాజీ సర్పంచి ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. అంతా రోడ్డు ప్రమాదమని భావించారు. కుటుంబ సభ్యులు మాత్రం ప్రణాళిక ప్రకారం చేసిన హత్య అని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వారం రోజుల్లో కేసును ఛేదించారు. పైకి కనిపిస్తున్నట్లు అది ప్రమాదం కాదని.. రూ.25 లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, నెల రోజులు రెక్కీ నిర్వహించి.. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా నిర్ధరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడిని సుపారీ గ్యాంగ్‌తో హత్య చేయించడం జిల్లాలో సంచలనం రేపింది.కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 21న నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడు ద్విచక్ర వాహనంపై గద్వాల నుంచి సొంతూరు నందిన్నెకు బయల్దేరారు. వెనుక నుంచి వచ్చిన బొలెరో ఆయన్ను బలంగా ఢీకొట్టింది. కొద్ది దూరం వాహనం సహా లాక్కెళ్లింది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బొలెరో ముందు భాగంలో బైక్ ఇరుక్కుపోయింది. దీంతో డ్రైవర్ సహా.. అందులో ఉన్నవారంతా పరారయ్యారు. ఈ ఘటనను తొలుత ప్రమాదంగా భావించారు. కానీ, కుటుంబ సభ్యులు మాత్రం ప్రమాదం జరిగిన తీరు చూసి ఉద్దేశపూర్వకంగానే ఢీ కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు వారం రోజుల్లో ప్రమాదం వెనక మిస్టరీని ఛేదించారు.

**ప్రత్యేకంగా తయారు చేయించిన బంపర్**

**హత్య కోసం బొలెరో వాహనానికి ప్రత్యేకంగా డిజైన్..**

ఇది ప్రమాదం కాదని, రూ.25లక్షల సుపారీ కుదుర్చుకుని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా పోలీసులు నిర్ధరించారు. హత్యచేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని తేల్చారు. నందిన్నె గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అలియాస్ కురువ వీరన్నకు.. మృతుడు చిన్నభీమ రాయుడికి మధ్య భూ వివాదాలు, రాజకీయ కక్షలు ఉన్నాయి. వీరన్న రైస్ మిల్లులో అక్రమాలపై అధికారులు సోదాలు నిర్వహించి కేసు నమోదు చేశారు. దీంతో చిన్నభీమ రాయుడిపై వీరన్న మరింత కక్ష పెంచుకున్నాడు. ఆయన్ను హత్య చేయించేందుకు కర్నూలుకు చెందిన ఈశ్వరయ్య గౌడ్‌తో రూ.25 లక్షలు సుపారీ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. హత్యచేసి దాన్ని ప్రమాదంగా చిత్రీకరిస్తే నేరం తమపైకి రాకుండా ఉంటుందని ప్రణాళిక రచించాడు.అందుకోసం కర్నూలు ఆటోనగర్‌లో బొలెరోకు ప్రత్యేకంగా బంపర్ తయారు చేయించారు. ఢీ కొడితే ఎదుటి వ్యక్తి అక్కడికక్కడే మరణించేలా, అదే సమయంలో వాహనానికి, అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నెలరోజులు రెక్కీ నిర్వహించారు. నాలుగుసార్లు హత్యాయత్నం చేసినా.. పరిస్థితులు అనుకూలిం చలేదు. ఈ నెల 21న అదునుచూసి జాంపల్లి బస్టాండ్‌కు సమీపంలో చిన్నభీమ రాయుడు బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. చనిపోయాడని నిర్ధరించుకునే వరకూ బైక్ సహా ఈడ్చుకెళ్లారు. బైక్ ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో అక్కడే వదిలేసి పరారయ్యారు. దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు తీగ లాగితే డొంక కదిలింది.

**మిల్లు వీరన్నపై రోడ్డు ప్రమాదం కేసులు?**

జోగులాంబ గద్వాల జిల్లాలో సంచలనం రేపిన ఈ కేసులో మిల్లు వీరన్న సహా 10మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. హత్య చేసేందుకు వినియోగించిన బొలెరో, నాలుగు కార్లు, రెండు బైకులు, 11 సెల్‌ఫోన్లు, 13 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. సుపారీ కింద రూ.25 లక్షలకు ఒప్పందం కుదరగా.. రూ.8 లక్షలు ముందుగానే ఇచ్చారు. మరో రూ.8.5 లక్షలు డ్రా చేసి నిందితులంతా వెళుండగా పోలీసులు నిఘా పెట్టి పట్టుకున్నారు. వారి నుంచి ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఐదుగురు గద్వాల జిల్లా వాసులు కాగా.. మిగిలిన నిందితులు కర్నూలుకు చెందిన వాళ్లు. వీరిలో కొందరిపై కేటీ దొడ్డి మండలంలో కేసులు నమోదై ఉన్నాయి. గతంలో మిల్లు వీరన్నపై రోడ్డు ప్రమాదం కేసులున్నాయి. అవి కూడా ప్రమాదాలా? లేక ఉద్దేశపూర్వకంగా చేసిన ఘటనలా? అనేది విచారణ జరపనున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు.

# గట్టిప్పలపల్లిలో ఘనంగా పూలే వర్ధంతి



**తలకొండగపల్లి, నవంబర్ 28 (నిజాయితి) :** మహాత్మ జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమా లేసి నివాళులర్పించిన గట్టు ఇప్పలపల్లి గ్రామ నాయకులు..ఈరోజు తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో కెవిపిఎస్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ చెన్నయ్య గారి ఆధ్వర్యంలో సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు కోసం మహిళలకు విద్యా అవకాశల కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి స్థానిక నాయకులు పూలమా లేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మిన్నాల డేవిడ్, గాదే రేణు రెడ్డి,మట్ట అంజయ్య, కెవిపిఎస్ సంఘం మండల ఉపాధ్యక్షులు జి దైవానందం, కెవిపిఎస్ సంఘం గ్రామ మాజీ అధ్యక్షులు కొమ్ము చెన్నయ్య,సిఐటియు నాయకులు పి నరసింహ,సిఐటియ నాయకులు సాయిలు,ఏదుల మచ్చేందర్,సుందరయ్య,ఏదుల శంకర్,పవన్ వాల్మీకి,గ్రామ పెద్దలు, గ్రామ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం



**మహబూబ్ నగర్, నవంబర్ 28 (నిజాయితి) :** జ్యోతిరావు పూలే ఒక భారతీయ సంఘ సంస్కర్త, ఆలోచనాపరుడు మరియు సామాజిక కార్యకర్త, పేదలు, మహిళలు మరియు అంటరానివారి జీవితాలను మెరుగుపరచ డానికి, కుల వ్యవస్థపై పోరాడటానికి కృషి చేసిన గొప్ప మహానుభావుడు అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకుడు సారంగి లక్ష్మి కాంత్, కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, జాంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు కిన్నెర శేఖర్, సగర సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్ గౌడ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గం కన్వీనర్ బి.శేఖర్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు చిట్లపల్లి దుర్గేష్, రజక సంఘ నాయకులు మల్లేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ధరూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన

**- హక్కుల పోరాట సమితి అడివి ఆంజనేయులు.**




**ధరూర్, నవంబర్ 28 (నిజాయితి) :** ధరూర్ మండల కేంద్ర గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల ఉపాధ్యక్షుడు అడివి ఆంజనేయులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల ఉపాధ్యక్షుడు మల్దకల్, గోవిందు, వెంకటేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు తీరని అన్యాయం భారీ బైక్ ర్యాలీతో బీఆర్ఎస్ నేతల నిరసన



**మణికొండ, నవంబర్ 28 :** మాయమాటలు చెప్పి బడుగుబలహీన వర్గాల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లల్లో తీరని అన్యాయం చేస్తున్నదని, అధికార పార్టీని గ్రామపంచాయతీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలంతా సమాయత్తం కావాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 17శాతం రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలు నిర్వహిస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నెక్నాంపూర్ ప్రభుత్వ పాఠశాల నుంచి పంచవటికాలనీ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందరరేగా సీతారాం దూళిపాళ మాట్లాడుతూ అసాధ్యం కానీ హామీలతో ప్రజలను నమ్మించి అధికారం చేపట్టిన రేవంత్ సర్కారు ఏ ఒక్క హామీనీ అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లతో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి చివరకు 17శాతం రిజర్వేషన్లతో బీసీలకు తీరని అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. 420 హామీల కాంగ్రెస్ సర్కారు బడుగులను నట్టేట ముంచడంతో పాటు ఒక్క సంక్షేమ పథకం అమలు చేసిన పరిస్థితులు రాష్ట్రంలో లేవన్నారు.రైతు బంధు, బీమా, మహాలక్ష్మి, వ ృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఫించన్లు ఎందుకు పెంచలేదని ప్రజలంతా ప్రశ్నించాలన్నారు. గత బీఆర్ఎస్ సర్కారు హాయాంలో 24శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తే అవి సరిపోవంటూ కల్లబొల్లి మాటలు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట మార్చి కేవలం 17శాతమే పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలకు వెళ్తుండటంపై ప్రజల ఆలోచించాలన్నారు. గద్దెనెక్కేంత వరకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేయడం ఆ తర్వాత గద్దెనెక్కి గతాన్ని మరవడం కాంగ్రెస్ సర్కారు తీరు అని ఆనాడే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. మరోసారి స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోవద్దంటూ ఆయన హితవు పలికారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామంటూ గంటాపథంగా చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదో ప్రజలే ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధన్‌రాజ్, యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్, నాయకులు బుద్దోలు బాబు,కిరణ్, విఠల్, మల్లేష్, భానుచందర్, సుమనళిని, మాల్యాద్రి నాయుడు, నరేష్, సంతోష్,ప్రవీణ్, తిరుపతి, శ్రీనివాస్‌చారి, షాంలెట్ రేఖ, బిందు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లోనే వాచీ చోరీ



**హైదరాబాద్:** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 'ఆపరేషన్ రోలెక్స్' సంచలనంగా మారింది. నిందితుడి ఇంటి నుంచి ఖరీదైన వాచ్‌ను కొట్టుకొచ్చిన అధికారి.. తన బాస్‌కు గిఫ్ట్ ఇచ్చి ప్రసన్నం చేసుకుందామని భావించాడట. కానీ కొట్టుకొచ్చిన వాచ్‌ను స్టేషన్‌లోనే మరో అధికారి తస్కరించాడట. ఈ విషయం బయటకు వచ్చింది. ఇందుకు కారణం.. నిందితుడి ఇంటి నుంచి రోలెక్స్ వాచ్ ఒక్కటే కాదు.. ఇంకా చాలా వస్తువులను పోలీసులు పట్టుకువచ్చారని తెలిసింది. దొరికిన విలువైన వస్తువులు దొరికినట్టు తీసుకొచ్చి%శా% రిలాక్స్‌గా పంచుకునే క్రమంలో తేడాలు రావడంతోనే రోలెక్స్ సంగతి బయటకు వచ్చినట్టు సమాచారం.ఇంతలో ఆ రోలెక్స్ స్టేషన్ నుంచే మాయం కావడం.. 'నమస్తే తెలంగాణ'లో కథనం రావడంతో 'సార్' సీరియస్ అయ్యారట. ఉన్నతాధికారులు ఒక్కొక్కరిని విచారించగా.. చోరీ చేసిన అధికారి దొరికాడట. ఈ వ్యవహారం హైదరాబాద్ కమిషనరేట్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. ఏ ఇద్దరు సిబ్బంది ఎదురుపడ్డా 'రోలెక్స్ దొరికిందా?' అని కొందరు, 'రోలెక్స్ దొరికిందట కదా!' అని మరికొందరు మాట్లాడుకుంటున్నారు.అసలేం జరిగిందంటే!హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఒక ఉన్నతాధికారికి రోలెక్స్ వాచ్ ఇష్టమట. ఇదే విషయాన్ని తాను ఒక ఇంటర్వ్యూలో కూడా చెప్పుకున్నారట. దీంతో సార్‌కు తమకు లభ్యమైన రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇద్దామని కొందరు అధికారులు భావించారు. ఆ రోలెక్స్ వాచ్ ఎక్కడిదంటే%శా% ఇటీవల నకిలీ ఐఏఎస్‌గా చలామణి అవుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు.. అతడి ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందరరేగా విలువైన వస్తువులను కొందరు పోలీసు అధికారులు తస్కరించినట్టు తెలిసింది. అక్కడ రోలెక్స్ వాచ్ కనిపించడంతో.. దాన్ని సార్‌కు గిఫ్ట్‌గా ఇద్దామని ఫిక్స్ అయ్యారట. అదీ సంగతి. ఇక స్టేషన్ వరకు తీసుకొచ్చిన తర్వాత ఆ వాచ్‌ను ఎవరో మాయం చేశారని తెలిసింది.

# కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం



**నాగర్‌కర్నూల్, నవంబర్ 28 (నిజాయితి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారంపై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టండి అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి జీ-1 కార్యాలయంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మీడియా సెంటర్ ను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారంపై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోజువారి దినపత్రికలతో పాటు టివిలో వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ ను పర్యవేక్షించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.అనంతరం హెల్ప్‌లైన్ డేస్ సెంటర్ ను ప్రారంభించారు.08540 230201 నెంబర్ అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఎవరైనా ఫిర్యాదులు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.హెల్ప్ లైన్ సెంటర్లు సిబ్బంది 24 గంటలు ఉంటూ ఫిర్యాదులను స్వీకరించిన నమోదు చేసి, వెంటనే పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, రాము, శివ, వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకగ్రీవాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**- ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడే ప్రథమ పౌరులే ముద్దు.**




**గద్వాల, నవంబర్ 28 (నిజాయితి) :** చదువుకున్న యువతీ యువకులు సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేయడానికి ముందుకు రావాలి. సర్పంచి పీఠంపై వేలంపాడే వారిపై వెంటనే ఐటి సోదాలు జరపాలి. ఇప్పుడు కొన్ని లక్షలు ఇచ్చి ఐదు ఏళ్లలో ఎన్ని లక్షల సంపాదించుకోవాలో సర్పంచి పదవుల కోసం కోట్లల్లో, లక్షల్లో వేలంపాడే డబ్బులు వారికి ఎక్కడివి? జోగులాంబ గద్వాల జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేయడానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ జి. రంగన్న పిలుపునిచ్చారు.శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ జి.రంగన్న మాట్లాడుతూ సర్పంచ్ పదవుల కోసం జోరుగా వేలం పాటలు పాడుతుండడంపై ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన వ్యవహారమని మండిపడ్డారు. దీనిపై ఎన్నికల అధికారులు వెంటనే స్పందించి ఏకగ్రీవాలు జరగకుండా పోటీ జరిపి పల్లె సీమల గ్రామాల అభివృద్ధికి సహకరించగలరని డిమాండ్ చేశారు. అలాగే ఏకగ్రీవాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకొని వేలం పాట పాడే వారిపై వెంటనే ఐటీ సోదాలు జరపాలని కూడా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఆశావాహుల నిరక్షరాస్యుల చొరవతో గ్రామాలలో కొద్ది మందితో కలిసి డబ్బున్న వాళ్ళు ఏకగ్రీవాలతో సర్పంచులుగా ప్రకటించుకోవడం ఇది ప్రజాస్వామ్యానికి ఖుని చేసే ప్రయత్నమేనన్నారు. రాజ్యాంగం ద్వారా ఓట్లు ఉన్నది ఓటు ద్వారా ఒక మంచి అభ్యర్థిని గెలిపించుకొని గ్రామ అభివృద్ధి చేసుకోవడానికి. అంతేగాని ఇలా ఎవరికి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు ఏక గ్రీవాలు చేసుకుంటే ఎలక్షన్ కమిషన్ ఎందుకున్నట్లు ఎలక్షన్ లు ఎందుకున్నట్లు ఇది అవినీతికి నియంతృత్వానికి దారితీస్తూ విలువ లేకుండా చేయడమే ఇది సరియైన పద్ధతి కాదన్నారు. అలాగే ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు సాతర్ల ఆశన్న మాట్లాడుతూ ఇప్పటికైనా ఎలక్షన్ కమిషన్ ఎన్నికల అధికారులు సీరియస్ గా తీసుకొని ఇలాంటి వాటిని కట్టడి చేయాలని తద్వారా భారత ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థను నిలబెట్టాలని కోరారు లక్షల రూపాయలు పెట్టి సర్పంచ్ పదవులు కొంటున్న వారికి డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో దీనిపైన ఐటి సంస్థలు దృష్టి పెట్టాలని అలాగే సమగ్ర విచారణ ప్రభుత్వ యంత్రాంగం జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ పాల్గొనడం జరిగింది.

# కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి

**- ఏఐటీయూసీ అసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్**




**హైదరాబాద్, నవంబర్ 28 (నిజాయితి) :** కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీస్వాతంత్రానికి పూర్వం కార్మికులు ఎన్నో పోరాటాలు,త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని అలాగే కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటియూసి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశం హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్లో జరిగింది. ఈ సందర్భంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుదని అన్నారు. 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను వ్యాపారం సులభతరం పేరుతో నాలుగు లేబర్ కోడులుగా తయారు చేయడం జరిగిందని,లేబర్ కోడులు వలన కార్మిక వర్గానికి అనేక నష్టం,అన్యాయం జరుగుతుందని అన్నారు, కనీస వేతనం,ఉద్యోగ భద్రత లాంటి హక్కులు కోల్పోతారని,సంఘం పెట్టుకొని హక్కు కూడా ఉండదని అన్నారు,ఇలా పోరాడి సాధించుకున్న హక్కులు నాలుగు లేబర్ కోడుల వలన కార్మికులు నష్టపోతారని అన్నారు. కార్మిక వర్గం కట్టు బానిసలుగా ఉండవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు,మోడీ కేవలం ఆధాని,అంబానీల కోసమే నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చారని,ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య శిక్షణా తరగతులను పరిశీలించిన రాష్ట్ర పరిశీలన బృందం



**నాగర్‌కర్నూల్, నవంబర్ 28 (నిజాయితి):** రాష్ట్ర పరిశీలన బృందం పర్యవేక్షణలో భాగంగా ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లాలో తిమ్మాజీపేట మండలం చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ బోధనా తరగతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశా లను సందర్శించి లిప్ కార్యక్రమం పై పదవ తరగతి విద్యార్థుల తరగతులపై రాష్ట్ర పరిశీలకులు జగదీశ్వర్ పర్యవేక్షణ చేసి పలు సూచనలు చేశారు.అదేవిధంగా బిజినాపల్లిలో సంత బజార్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్నటువంటి మిడ్లైన్ పరీక్షను పరిశీలించి పలు సూచనలు చేశారు మధ్యాహ్న సమయంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ లో జరుగుతున్నటువంటి ఐదు రోజుల పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ శిబిరం ని రాష్ట్ర పరిశీలన బృందం సందర్శించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పరిశీలకులు జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా ప్రవేశపెట్టినటువంటి పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలలు వాటి అభివృద్ధి శిక్షణలో మీరు నేర్చుకున్నటువంటి కార్యక్రమాలను తూచా తప్పకుండా పాఠశా లలో ప్రవేశపెట్టి విద్యార్థుల అభివృద్ధిలో తోడ్ప డాలని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులుగా మీరు కృషి చేయాలని తెలిపారు.కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సరిపద్దీన్ గారు జిల్లా రిసోర్స్ పర్సన్స్ లక్ష్మీనరసింహారావు రాజేందర్ రెడ్డి కృష్ణ ప్రసాదులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి



**బిజినేపల్లి, నవంబర్ 28 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం మంగనూర్ గ్రామంలో వాటర్ ట్యాంకు దగ్గర మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ దిమ్మె దగ్గర మంగనూర్ గ్రామం బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడు అట్టడుగు ప్రజల కోసం చేసిన సేవను గుర్తు చేస్తూ మాట్లాడిన బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు అప్పల మాసయ్య యాదవ్ మహాత్మా జ్యోతిరావు పూలే గారు అణగారిన, బడుగు, బలహీన ప్రజలకు యావత్ భారతదేశం లోనే మొట్ట మొదట పాఠశాలలను ప్రారంభం చేసి అక్షరాలు నేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత మహాత్మా జ్యోతిరావు పూలే గారిది అని గుర్తు చేసి ఆ మహాత్ముని వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మంగనూర్ గ్రామం బీసీ సంఘం నాయకులు, బీసీ పెద్దలు, బీసీ యువకులు అందరూ కలిసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ బంధువులు కుమ్మరి గంగన్న, జాలం నాగయ్య యాదవ్, వేముల సత్యశీల సాగర్, జాలం కృష్ణయ్య యాదవ్, మేకల యాదయ్య యాదవ్, కుమ్మరి సాంబశివ, వంక శివ, మావిళ్ళ శివ, గుజ్జుల బాలస్వామి, సంగనమోని రామంజి, వడ్ల రాముడుచారి,వడ్ల రాంకోటి చారి, ఇండ్ల యాదగిరి పాల్గొన్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

**మిడ్జిల్, నవంబర్ 28 (నిజాయితి) :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మిడ్జిల్ లో ఈ రోజు నిర్వహించిన కార్యక్రమం లో ప్రధాన చార్యులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రోజు, నవంబర్ 28, గొప్ప సామాజిక సంస్కర్త, అణగారిన వర్గాల ఆశాజ్యోతి అయిన మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి. ఈ సందర్భంగా, మనమందరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, మన ప్రగాఢ నివాళులు అర్పిస్తున్నాము.'పోగొట్టుకున్న హక్కులు పోరాడకుండా రావు." ఇది జ్యోతిరావు పూలే గారి నినాదం. అజ్ఞానమనే చీకట్లో మగ్గుతున్న అణగారిన వర్గాలకు, ముఖ్యంగా మహిళలకు చదువు అనే వెలుగును చూపించిన మహోన్నత వ్యక్తి ఆయన.మన దేశంలో సమాజం కుల వ్యవస్థ, లింగ వివక్ష అనే సంకె ళ్ళతో బంధిం చబడిన సమయంలో, ఆయన ధైర్యంగా ఆ సంకె ళ్ళను ఛేదించడానికి పూనుకున్నారు. పూలే గారి ప్రధాన కృషి మరియు ఆశయాలుమహాత్మా పూలే గారి జీవితంలో ప్రధానంగా గుర్తుంచుకోవాల్సిన విషయాలుభారతదేశంలో బాలికల కోసం మొట్టమొదటి పాఠశాలను స్థాపించిన గొప్ప వ్యక్తి పూలే.తన భార్య సావిత్రిబాయి పూలే గారికి చదువు నేర్పించి, ఆమెను దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చి ద్దారు. దంపతుల త్యాగం, కృషి ఈ తరానికి ఎప్పటికీ ఆదర్శం.

**సామాజిక సమానత్వం (సత్యశోధక సమాజ్):**

సమాజంలోని అసమానతలను, అంధ విశ్వాసాలను



రూపుమాపడానికి 1873లో 'సత్యశోధక్ సమాజ్' (సత్యశోధక సమాజం) అనే సంస్థను స్థాపించారు. కులంతో సంబంధం లేకుండా, మనుషులందరూ సమానమేనని, అందరికీ ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉందని గర్జించిన గొప్ప విప్లవకారుడు ఆయన.

**రచనలు:**

ఆయన రచించిన 'గులాంగిరి' (బానిసత్వం) అనే పుస్తకం అప్పటి సామాజిక దోపిడీని, బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ప్రపంచానికి తెలియజేసింది.నర్సింహులు జూనియర్ లెక్చరర్ కామర్స్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూప్రియ మైన విద్యార్థులారా!మహాత్మా పూలే గారు మనకు ఇచ్చిన గొప్ప ఆస్తి విద్య. మీరు పాఠశాలలో, కళాశాలలో పొందుతున్న ఈ జ్ఞానాన్ని ఆయన పోరాడి సాధించారు.మీరు చేయవలసినది ఒకటే:విద్యను ఆయుధంగా మలచండి: కేవలం మార్కుల కోసం చదవకుండా, జ్ఞానాన్ని సంపాదించండి. సమాజాన్ని, చరిత్రను అర్థం చేసుకోండి. వివక్షను ప్రశ్నించండి: మీ చుట్టూ ఏదైనా వివక్ష ఉన్నా, అన్యాయం జరిగినా భయపడ కుండా ప్రశ్నించే ధైర్యాన్ని పెంచుకోండి. సమాన త్వాన్ని పాటించండి: కులం, మతం, లింగం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని గౌరవించండి. అదే పూలే గారికి మనం ఇచ్చే నిజమైన నివాళిజ్యోతిరావు పూలే గారు మనకు శారీరకంగా దూరమైనా, ఆయన ఆశయాలు, స్ఫూర్తి శాశ్వతంగా నిలిచి ఉంటాయి. ఆయన వర్ధంతిని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, సామాజిక బాధ్యతను గుర్తుచేసుకునే రోజుగా భావించాలి.ఆయన స్ఫూర్తితో, మనమందరం కలిసి సమానత్వం, సౌభ్రాతృత్వం నిండిన ప్రగతిశీల సమాజాన్ని నిర్మించడానికి కృషి చేద్దామనీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# బీజేపీ ఎన్నికల సన్నాహక సమావేశం

**అచ్చంపేట, నవంబర్ 28 (నిజాయితి) :** అచ్చంపేట పట్టణంలోని మాజీ శాసనసభ్యులు డా,, గువ్వల బాలరాజు గారి నివాసంలో భారతీయ జనతా పార్టీ అచ్చంపేట రూరల్ మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.మండల అధ్యక్షురాలు క్రాత్రావతి జ్యోతి గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో.బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మంగ్య నాయక్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామాల్లో అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన జల్ జీవన్ మిషన్, మరియు స్వచ్ఛ భారత్ మిషన్ వంటి ముఖ్యమైన పథకాలు గ్రామ ప్రజల జీవితాలను ఎలా మెరుగుపరుస్తున్నాయో ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే ప్రాజెక్టులు, మరియు పంచాయతీ రాజ్ సంస్థలకు కేంద్రం నేరుగా అందిస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులు వంటి అంశాలను గురించి ప్రస్తావించారు. కేంద్రం అందిస్తున్న ఈ




నిధులను సక్రమంగా వినియోగించుకోవాలంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేనయ్య గారు, బిజెపి జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు గారు, జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అఖిల్ రెడ్డి , మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కమల గారు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పంగా కృష్ణ గారు, రామచంద్రయ్య గారు, రాములు గారు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు పోలం ఆంజనేయులు గారు, పిట్టల కృష్ణయ్య గారు, బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు కాశి గౌడ్, శ్రీనివాసులు, బిజెపి మండల పదాధికారులు బూతు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సామూహిక అయ్యప్ప మహా పడిపూజలో ఆధ్యాత్మిక వైభవం

**- పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**- అయ్యప్ప నామస్మరణతో భక్తి తరంగంగా మారిన మహబూబ్ నగర్**

**మమబూబ్ నగర్, నవంబర్ 28 (నిజాయితి) :** సామూహిక అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం భక్తుల గుండెల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ అత్యంత శ్రద్ధాభక్తులతో, సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా జరిగింది. మహబూబ్ నగర్ పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియా లోని అయ్యప్ప నిత్య అన్నప్రసాద క్షేత్రం లో నిర్వహించిన ఈ కాకార్యక్రమంతో వేదమంత్రోచ్చారణల ు, హరిహర స్తోత్రాల నాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగగా, అయ్యప్ప స్వామి సన్నిధానం భక్తి పరిమళాలతో పరవళ్లు తొక్కింది. ఈ మహత్తర పూజా కార్యక్రమానికి గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతి సమర్పించి భక్తులతో కలిసి స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులను అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు



మాట్లాడుతూ, మండల కాలం పాటు నియమనిష్టలతో అయ్యప్ప మాల ధరించి, సాత్విక జీవితాన్ని పాటిస్తూ స్వామి సేవలో తలమునకలై ఉండటం ప్రతి భక్తుడి జీవితంలో దొరికే అరుదైన ఆధ్యాత్మిక అనుభూతి అని అన్నారు. "అయ్యప్ప స్వామికి సమీపంగా ఉండి ఆయన దివ్య అనుగ్రహాన్ని పొందే మహద్భాగ్యం మాలధారణ చేసిన భక్తులకే లభిస్తుంది. ఈ వ్రతం మనసు కు శాంతిని, ఆత్మకు పవిత్రతను ప్రసాదించి మనలో క్రమశిక్షణ, సహనం, సేవా భావనను పెంపొందిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సామూహిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమా జంలో సద్భావన, ఐక్యత, సమసమాజ నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. యువత ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించి సన్మార్గంలో నడవడానికి అయ్యప్ప మాల మార్గ దర్శకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధారం సుధాకర్ రెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, గురు స్వామి నారాయణతో పాటు పలువురు గురు స్వాములు, ప్రజాప్రతినిధులు, అయ్యప్ప భక్తులు, , యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిసి సంఘాలు, విద్యావంతుల నేతృత్వంలో

## ఘనంగా జ్యోతి రావు పూలే వర్ధంతి

**నాగర్‌కర్నూల్, నవంబర్ 28 (నిజాయితి) :** మహాత్మా జ్యోతిరావు పూలే గారి135వ వర్ధంతి సందర్రేగా నాగర్‌కర్నూల్ జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో "బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి" మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్రేగా మాట్లాడిన బీసీ జేఏసీ నాయకులు తెలిపారు:"ఈ దేశంలోని శూద్ర%--%అతిశూద్ర వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయన పోరాట ఫలితంగానే భారతదేశ చరిత్రలో బహుజన వర్గాల అసలు చరిత్ర వెలుగులోకి వచ్చింది. మహిళలకు సమాన అవకాశం, విద్యా హక్కులు, సామాజిక న్యాయం పూలే గారి ఆలోచనల ప్రభావం. ఆయన చూపిన దారి మనకు నేటికీ మార్గదర్శకం. ఈ దేశంలో నిజమైన



ప్రజాస్వామ్యం రావాలంటే, బహుజనవర్గాల ఆత్మగౌరవం నిలబడాలంటే బహుజన రాజ్యాధికారం తప్పనిసరి" అని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా బీసీ జేఏసీ నాయకులుమ్యాకల శివశంకర్ యాదవ్, పచ్చిపాల సుబ్బయ్య, గుడిపల్లి నిరంజన్, వంకేశ్వరం నిరంజన్, తగిలి శ్రీనివాసులు, వెంకటయ్య, సురేష్, జాలం కాసిం యాదవ్, కందికొండ మోహన్, గూట విజయ్, గడ్డం విజయ్, కళ్యాణ్ తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# బండరాయితో మోది, గొంతుకోసి మాజీ మావోయిస్టు బల్లెపు సిద్ధన్న దారుణ హత్య.

**సిరిసిల్ల రూరల్, నవంబర్ 28:** మాజీ మావోయిస్టు, డిప్యూటి దళాకమాండర్, బీఆర్ఎస్ నేత బల్లెపు నర్సయ్య అలియాస్ సిద్ధన్న(%ాఱఱఎుఖుఅఖు%), అలియాస్ బాపురెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. సిద్దన్నను చంపేశారనే విషయం తెలిసి స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట ఉలిక్కిపడింది. గురువారం సాయంత్రం వేములవాడశివారులోని అగ్రహారం గుట్టల్లో జగిత్యాల జిల్లాకు చెందిన సంతోష్ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. రాత్రి కుటుంబసభ్యులకు సమాచారం అందివ్వగా హుటాహుటినా ఘటన స్థలానికి చేరున్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మహేశ్ బాబాసాహెబ్, పోలిసు అధికారులతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వేములవాడ ప్రభుత్వ దవాఖానాలోని మార్చురీలోని సిద్దన్న మ ృతదేహాన్ని పరిశీలింలించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.అయితే.. సిద్దన్నను సంతోష్ ఒక్కడే హత్య చేయలేదని, మరికొంత మంది హస్తం ఉందని ఆనుమానాలు వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు లిఖిత పూర్వకంగా పోలిసులకు పిర్యాదు చేశారు. పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబసభ్యులకు సిద్దన్న మ ృతదేహాన్ని అప్పగిం చారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సిద్దన్నకు ఇద్దరు భార్యలు పోశవ్వ, ఎల్లవ్వలు ఉన్నారు. మొదటి భార్యకు కొడుకు అశోక్, రెండో భార్యకు కొడుకు నరేష్, కూతురు ఉన్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ, పోలీసు అధికారులు యూట్యూబ్ ఛానల్ ఇంటర్యూతో కక్షమూడేళ్ల క్రితం ఓ యూట్యూబ్ చానల్లో బల్లెపు సిద్దన్న, మరో ఇద్దరు మాజీ మావోయిస్టులతో కలిసి ఇంటర్యూ ఇచ్చాడు. ఈఇంటర్యూలో తాము మావోయిస్టుగా ఉన్న సమయంలో పలానా వారిని ఈ విధంగా చంపామంటూ ఆయన వివరించాడు. యూట్యూబ్‌లో సిద్దన్న ఇంటర్యూ చూసిన జగిత్యాల జిల్లాకు చెందిన సంతోష్ ఎలాగైనా సిద్దన్నను మట్టుబెట్టాలని నిర?యించుకున్నాడు. తన ప్రణాళికలో భాగంగా మూడు నెలలుగా అతడు సిద్దన్నతో స్నేహం పెంచుకున్నాడు. తర్వాత సిరిసిల్ల ఎఎంసీ డైరెక్టర్ గా పనిచేశాడు. సిద్దన్నహత్యకు గురికావడంతో పార్టీ నేతలు దిగ్గ్రాతి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిలి విండో చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, పడిగెలరాజు, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య వేములవాడ ప్రభుత్వ దవాఖానకు వెళ్లి సిద్దన్న మ ృతదేహానికి పోస్టుమార్టం పూర్తయ్యేవరకు అక్కడే ఉన్నారు.

# నీ మనసు నాకు తెలుసు

భోజనం చేసి మంచం ఎక్కబోతుండగా సెల్ మోగింది. చేసింది పార్వతి. విశాఖపట్నం నుంచి. ఆత్రంగా ఆన్ చేశాడు శివ."చెప్పు!""గచ్చిబౌలీలోని ఓ పేరున్న సాఫ్ట్‌వేర్ కంపెనీ క్యాంపస్ సెలక్షన్స్‌లో నాకు ఉద్యోగం వచ్చింది. ఆ శుభవార్తను నీతో పంచుకుందామని చేశాను!""నీలాంటి తెలివిగల అమ్మాయిని వేలమందిలో ఒకదానిగా ఊహించలేను. నిన్ను ఓ ఉన్నత వ్యక్తిలా తీర్చిదిద్దాలనుకున్నాను!" ఫోన్ ఆఫ్ చేసేశాడు శివ.ఉదయం బ్రేక్‌ఫాస్ట్ టేబుల్ దగ్గర కొడుకుతో.. "రాత్రి మామయ్య ఫోన్ చేశాడురా శివా! పార్వతికి హైదరాబాద్‌లోనే ఉద్యోగం వచ్చిందట. ఆఖరి సంవత్సరం పరీక్షలు అవ్వాలి గదా! చేరేందుకు ఎలా లేదన్నా ఆరునెలలు పడుతుంది. ఈలోగా నీ హౌస్‌సర్జన్ పీరియడూ పూర్తవుతుంది. ఇక్కడ మంచి స్థలం చూస్తే హాస్పిటల్‌కు బిల్డింగ్ కట్టిస్తాను అంటున్నాడు!"చెప్పాడు చిదంబరం"నాన్నా! విషయం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. నేను పుట్టిన గ్రామం సాయిరాంపురంలోనే వైద్యం చేయాలనుకుంటున్నాను. తాతయ్య ఆ ఊళ్లో పొలాలు కొన్నాడు, తోటలు కొన్నాడు. రాజభవనంలాంటి ఇల్లు కట్టించాడు. అన్నిటికీ మించి బతికి ఉన్నంతకాలం ఆ ఊరి ప్రజలంతా ఆయన్ను దేవుడిలా కొలిచేవారని నువ్వే చాలాసార్లు చెప్పావ్. అందుకే ఆ ఊళ్లో ఆయన పేరున ఆసుపత్రి ప్రారంభించాలనేది నా కోరిక!""మూడొందల గడపే ఉన్న ఆ ఊళ్లో ఉండలేకనే గదా నీ ఐదోఏట మనం హైదరాబాద్ వచ్చింది!" "ఊళ్లో మన పొలాల్ని, తోటల్నీ, ఇంటినీ.. ఇప్పటికీ అక్కడి వాళ్లంతా పోయిన దత్తాత్రేయుడు గారి ఆస్తులే అంటున్నారు గానీ, ఇప్పుడు వాటికి సొంతదారుడివైనా నీ పేరు ఎవరూ తలుచుకోవటం లేదు. కారణం?"కొడుకు మాటలకు ఆయనకు చికాకు వేసింది."వాటిని అనుభవిస్తున్నామేగానీ, ఊరి ప్రజలకు తాతయ్యలాగా మనమేమైనా సేవ చేశామా? మేలు చేశామా?""అక్కడ ప్రాక్టీస్ పెడితే నీకు బ్రేక్‌ఫాస్ట్‌కైనా సరిపడే ఆదాయం వస్తుందా?" "నేను ఆదాయం గురించి ఆలోచించటం లేదు. అక్కడ వైద్యం చేస్తూ ఆయన పేరును సువరా?క్షరాలతో లిఖించి, తరతరాలు గుర్తుంచుకునేలా చేయాలనేదే నా ఆకాంక్ష!"చిదంబరం విసురుగా లేచి, గొంతు పెంచి.. "అంటే.. లక్షలు పోసి చదివిన ఆ చదువును గంగపాలు చేస్తానంటావ్. అంతేనా?" అరుస్తున్నట్లుగా అన్నాడు. "తాతయ్య ఇచ్చిన ఆస్తిని పెట్టుబడిగా పెట్టి నాతో వ్యాపారం చేయిద్దామని అనుకుంటున్నావని నేనెప్పుడూ అనుకోలేదు!"ఆయన కళ్లు ఎర్రబడినాయి. ముక్కుల్లోనుంచి వెచ్చటి గాలి రాసాగింది.

"సంక్రాంతికి మనం సాయిరాంపురంలో కలుస్తున్నామా?".. పండుగ ఇంకో వారంరోజులు ఉందనగా పార్వతికి ఫోన్ చేసి అడిగాడు శివ. "నువ్వు వస్తున్నావో లేదో తెలియదు గానీ, నేను మాత్రం అమ్మా నాన్నలతో గడపటానికి వెళుతున్నాను!" కంఠంలో కోపం ఎంత నిగ్రహించుకున్నా ఆగటంలేదు. అందుకు కారణం.. అతను ఆ పల్లెటూరులో ఉండటానికే నిర?యించుకున్నట్లు స్పష్టంగా వారం రోజుల క్రితం ఫోన్ చేసినప్పుడు చెప్పటంతో. "కానీ, నేను నీకోసమే వద్దామనుకుంటున్నాను!" ఆమె కోపాన్ని తగ్గించాలి అన్నట్లుగా అన్నాడు. "అది ఆనందమే కానీ, నేను చదివిన చదువును వ ృథా చేస్తూ నువ్వు కోరినట్లుగా శాశ్వతంగా అక్కడే ఉండాలనుకోవటం జరగని పని!" మాటల్లో ఏ తడబాటు లేకుండా స్పష్టంగా చెప్పేసింది. "చదివిన చదువు ఎందుకు వ ృథా అవుతుంది.అది మన పిల్లల వ ృద్ధికి ఉపయోగపడదా?" "అక్కడ ఉంటే వాళ్లకు చదువు రాకపోంగా అలవాటయ్యేది మట్టిలో దొర్లటమే!""నువ్వు పుట్టిందీ, నేను పుట్టిందీ ఆ మట్టిలోనే. నువ్వన్నదే నిజమైతే నేను డాక్టర్‌ను అయి ఉండేవాడిని కాదు, నువ్వు బీటెక్ చేసేదానివీ కాదు! దానికి కారణం మన తాతయ్య. అందుకు క ృతజ్ఞతగా ఆయన పేరున మనం మన గ్రామాన్ని వ ృద్ధిలోకి తీసుకురావాలనేది నా ఉద్దేశం!" చిన్నగా అన్నాడు."ఇప్పటికీ మీ అమ్మానాన్నా అక్కడే ఉన్నారు. వారికి నువ్వు ఒక్కదానివే. ఊరి ప్రజలను వదిలేయ్, నిన్ను కన్నవారిభవిష్యత్తుకైనా తోడుగా ఉండాలని ఎందుకనుకోవు!""ఆడపిల్లకు భవిష్యత్తు అత్తగారిల్లే కానీ.. పుట్టిల్లు కాదు!" శివ నవ్వాడు."పోనీయ్.. భర్త ఉండే ఊరునైనా నీ ఊరే అనుకోలేవా?""నా భర్తకు నేను కావాలనుకుంటే నా బాటలోనే నడుస్తాడు!" రోషంగా అన్నది.ఆ రాత్రి వారి నడుమ జరిగిన మాటలు ఇద్దరి మనస్సులనూ ముళ్లలా గుచ్చుకుంటూనే సంక్రాంతికి రెండు రోజుల ముందే పార్వతి సాయిరాంపురం వచ్చింది. శివకూడా తల్లిదండ్రులతో కలిసి పండగకు వారం రోజులు అక్కడ గడిపేలా వచ్చాడు. వచ్చిన రోజు రాత్రే పదకొండు గంటలప్పుడు శివ పడుకున్న గదిలోకి వచ్చింది పార్వతి. నిద్ర పట్టక పుస్తకం చదువుకుంటున్న అతను ఆమెను విచిత్రంగా చూస్తూ తలెత్తి లేచాడు."చెప్పు!""చెప్పేందుకు ఏమున్నది. ఈ నాలుగు రోజులూ సర్వం మరిచి హాయిగా గడుపుదామని వచ్చాను. పెద్దవాళ్లకు మన నిర?యాలను చెప్పి వాళ్ల మనస్సులను కలుషితం చేయటం నాకిష్టంలేదు. ఇప్పుడు ఆ విష యాన్ని చర్చనీయాంశం చేయబోకు!" అని చెప్పి, ఎలా వచ్చిందో అలాగే అక్కడనుండి వెళ్లిపోయింది పార్వతి.చీకటి ఇంకా దోబూచులాడుతుండగానే వీధులన్నీ భోగి మంటలతో చల్లటి వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. పార్వతిని నిద్రలేపుతూనే.. "ఒంటికి నలుగు పెట్టుకో! తలంటి పోసుకుందువుగాని!" అని అత్తయ్య అనటంతో.. ముఖం కడుక్కొని అందుకు సిద్ధమైంది.పాలేరు దొడ్లో రాళ్ల పొయ్యిమీద పెద్ద డేగిసాతో నీళ్లు కాగపెడుతున్నాడు. అత్తే నీళు పోసింది."జడ వేసుకోవద్దు. అటు మోకాళ్లదాకా ఉన్న జుట్టు ఆరినట్లూ ఉంటుంది, ఇటు అందంగానూ ఉంటుంది. చాలామంది ఆడపిల్లలు జడ వేసుకోవటం ఎప్పుడో మానేశారు. పట్టు పరికిణీ కుట్టించి తెచ్చాను. అదే రంగు ఓణీ కూడా. వాటిలో ఇరవై యేళ్లు దాటుతున్నా పదహారేళ్ల పిల్లలాగానే కళకళలాడుతూ కనబడతావ్. కళ్లకు కాటుక పెట్టుకో, కాళ్లకు పసుపురాసుకో. టిఫిన్ తిని నువ్వు, బావా తోటకు వెళ్లి మల్లెపూలు తెస్తే సాయంత్రం పూలజడ అది తన ఇంటికి అందాన్నే కాదు, ఆనందాన్ని కూడా తీసుకురావాలనేది ఆమె కోరిక. పూలు పాలేరైనా తెస్తాడు. కానీ, ఆమె అంత శ్రద్ధగా తనను అలంకరించి బావతోపాటు ఎందుకు పంపాలనుకుంటున్నదో అర్థమవుతూనే ఉన్నది పార్వతికి. తన అందంతో బావను మైమరిపింప చేస్తే తనకు దూరమవ్వలేక మనసు మార్చుకుని హైదరాబాద్‌లోనే ప్రాక్టీస్ పెడతాడనేది ఆమె ఆలోచన అయివుండవచ్చు. ఆమె చెప్పినట్లుగా బీరువాలోని నగలు తీసి పెట్టుకుంటూ.. "ఇప్పుడు ఇవన్నీ ఒంటికి తగిలించుకోవటం ఫ్యాషన్ కాదు అత్తా!" అన్నది నసుగుతున్నట్లుగా. "మెడలో సన్నటి గొలుసే బాగుంటుంది!""నువ్వు ఈ పండగ మూడురోజులూ లక్ష్మీదేవిలా సువర?కాంతులతో వెలిగిపోవాలి!"శివ కూడా తయారవ్వటంతో ఇద్దరూ తోటకు బయల్దేరారు. పది దాటింది. కొద్దిగా ఎండ వచ్చినా తగ్గని చలి. దారినపోతున్న వాళ్లు ఆగిమరీ చూస్తున్నారు వాళ్లిద్దరినీ. ముసలివాళ్లయితే.. "దత్తాత్రేయుడిగారి మనవడు, మనవరాలు".. "ఊరికే కళ వచ్చింది!" అని మురిసిపోతున్నారు.పావుగంటలో తోటలో కాలు పెట్టారు ఇద్దరూ. ఆహ్లాదకరమైన ద ృశ్యం. కురుస్తున్న మంచులోనుంచి చెట్లసందులగుండా బూడిద రంగులో చొచ్చుకొస్తున్న సూర్య కిరణాలు. చెట్ల కుదుళ్లను శుభ్రంచేస్తూ నీరు పెడుతున్న పనివాళ్లు. ఆకుల గలగలల మధ్య పిట్టల కూతలు."నువ్వు ఏదైనా కిందకున్న చెట్టుకొమ్మ మీద కూర్చుంటే ఫొటో తీస్తాను. వనదేవతలా ఉన్నావ్!" ఆమెనే తన్మయంగా చూస్తూ మల్లెతీగల దగ్గర నిలబడి పూలు కోస్తున్న పార్వతితో అన్నాడు."నీ ఫోనంతా నా ఫొటోలే కదా! ఇంకెన్ని తీస్తావ్?" "చిందులేస్తున్న చిరునవ్వుల రాణికి ఎన్ని ఫొటోలు తీసినా తక్కువే. ఎలాగూ మనం కలిసి ఉండాలనుకోవటంలేదు కాబట్టి.. కనీసం నా బెడ్‌రూంలో గోడమీదన్నా నువ్వు ఫొటో రూపంలో కూర్చుని, నన్ను మురిపిస్తూ నీ కళ్లల్లోని వెలుగును నా మీదకు వెన్నెల్లా వెదజల్లుతుంటే ఆస్వాదిస్తూ ఆనందిద్దామని!""బెడ్‌రూంలో నా ఫొటో పెట్టుకుని చూస్తూ కూర్చుంటే.. నీ అర్ధభాగం అట్లకాడ తిరగేస్తుంది!""శరీరానికే వాతలు. మనస్సు కోరుకున్న వాళ్లతో విహరిస్తూ ఎలాంటి ఆటుపోట్లనైనా సంతోషంగా ఎదుర్కోగలదు.!" కవ్విస్తున్నట్లుగా అన్నాడు."అవసరమొస్తే పూలదండా వేయవచ్చు. అవునా?" కసిగా అన్నది.. తన మాట విననంటున్నందుకు కోపంతో. ఆమె మాటలు చురకత్తులై అతని గుండెల్లో దిగబడటంతో, కళ్లు నిప్పులు కురిపించసాగినాయి. క్షణం కూడా ఆలస్యం చేయకుండా అడుగు దూరంలో ఉన్న ఆమె ముందుకు దూకుతూనే.. పెద్ద శబ్దమయ్యేలా ఆమె చెంపమీద ఛళ్లుమంటూ కొట్టాడు. "నోర్మూయ్. ఏఉవిటా వాగుడు?" అన్నాడు అరుస్తున్నట్లుగా.పార్వతి అతని చేష్టకు బిత్తరపోయింది. తమని ఎవరన్నా చూస్తున్నారా!? అన్నట్లుగా తడబడుతూ అటూఇటూ చూసింది. జీవితంలో ఇదే మొదటిసారి.. ఆమె మరొకరి చేతిదెబ్బ తినటం. శివ అక్కడ ఉండలేదు. మోటబావి వైపు వెళ్లి దాని గట్టుమీద కూర్చొని దిగులుగా శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాడు. ఎంతో ఆనందంగా గడపవలసిన పండుగ పూట తను తప్పు చేశాడా? లేకపోతే దాని నోటినుండి ఆ అపభ్రంశపు మాట రావటమేమిటి? మనస్సు కలవరపాటుకు

సంక్రాంతి రోజున అన్ని పల్లెల్లాగానే సాయిరాంపురమూ కళకళలాడుతోంది. ఊరంతా తీర్చిదిద్దిన రంగవల్లులు. వాకిళ్లకు కట్టిన మామిడి తోరణాలు. చెట్లకు ఊగుతున్న ఉయ్యాలలు, ఆకాశంలో ఎగురుతున్న గాలి పటాలు. ఆనాటి సాయంత్రం రైతులందరూ ఆ ఇంట జేరటం దత్తాత్రేయుడుగారు ఉన్నప్పటి నుండీ జరుగుతున్నదే. వారు గడచిన సంవత్సరంలోని సుఖదుఃఖాలను, లాభనష్టాలను అక్కడ కూర్చుని మననం చేసుకోవటం అలవాటు. ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొని ఉంటే మరోసారి రాకుండా ఎలా అధిగమించాలో చర్చిస్తారు. ఇప్పుడు దత్తాత్రేయుడు లేకపోయినా ఆ ఆనవాయితీ కొనసాగుతునే ఉన్నది. అయిదవ్వగానే ఓ గంటపాటు ఆ అవరణలో సన్నాయి మేళం. ఆ తరువాత గుడి పూజారిగారి పురాణ శ్రవణం. ఆపైన చర్చలు. రాబోయే సంవత్సరంలో చేపట్టబోయే కొత్త పనుల ఆలోచనలూ. ఆ కార్యక్రమం అవ్వగానే జానికమ్మ, శివ తల్లి సుభద్ర ఆరోజు చేసిన పిండివంటలను అరిటాకుల్లో పెట్టి అందరికీ ఇచ్చారు. పార్వతి, శివ వాళ్లకు సాయం చేస్తున్నా.. తోటలో జరిగిన సంఘటన తరువాత ఇద్దరూ ముభావంగానే ఉన్నారు. అవసరానికే మాటలు.

5
TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
శనివారం,
నవంబర్ 29, 2025



# కల్వకుంట్ల కవితకు గాయాలు

కామారెడ్డి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కామారెడ్డిలోని అశోక్ నగర్ రైల్వే గేట్ వద్ద రైల్ రోకో నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేస్తున్న కవితను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఆమెను అరెస్ట్ చేసే క్రమంలో జరిగిన తోపులాటలో కవిత చేతికి స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం ఆమెను సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకుంటున్నాయని, 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాటం ఆగదని కవిత స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై నిరసన ప్రదర్శన ఉద్రిక్తతకు దారితీసింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రైల్వే ట్రాక్‌పై రైల్ రోకో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య జరిగిన తోపులాటలో కవిత చేతికి స్వల్ప గాయాలయ్యాయి.. ఆ తర్వాత ఆమెను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ రైల్వే గేట్ వద్ద కవిత, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి రైలు పట్టాలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళన కారణంగా రైల్వే ట్రాక్‌పై అంతరాయం ఏర్పడటంతో.. కామారెడ్డి పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) సిబ్బంది భారీగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నిరసనకారులను ట్రాక్‌పై నుంచి తొలగించే ప్రయత్నం చేశారు. మొదట పోలీసులు కవితను సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ.. ఆమె వెనక్కి తగ్గకపోవడంతో, బలవంతంగా అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు.కవితతో పాటు జాగృతి నాయకులను పోలీసులు అరెస్టు చేసే క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో, పోలీసులు బలప్రయోగం చేసి కవితను అదుపులోకి తీసుకున్నారు. ఈ పెనుగులాటలోనే కవిత చేతికి స్వల్ప గాయమైంది. వెంటనే ఆమెను అరెస్టు చేసి, సమీపంలోని సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు పోలీసులు అరెస్టు చేసిన అనంతరం కవిత మాట్లాడుతూ.. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం దక్కకుండా చేసేందు కు కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్రలు చేస్తున్నా యని ఆమె తీవ్రంగా ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం బీసీలను మోసం చేయడమేనని ఆమె విమర్శించారు. అంతేకాకుండా.. ఎంపీలు, ఎమ్మెల్యేలు వెంటనే చేస్తే 42 శాతం బీసీ బిల్లు అమలవుతుందని ఆమె పేర్కొన్నారు.

# ఏదులాపురమును మరో లగచర్లగా తయారు చేయొద్దు



**ఖమ్మం రూరల్, నవంబర్ 28 :** ఎంతో ప్రశాంతంగా ఉన్న ఎదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాన్ని మరో లగచర్లగా తయారు చేయవద్దని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గతంలో గిరిజనులకు కేటాయించిన అసైన్డ్ భూములను వివిధ గిరిజన సంఘాల నాయకులు, బాధిత గిరిజన రైతులతో కలిసి పరిశీలించారు. సర్వే నంబర్ 136కు సంబంధించిన భూమిలో గతంలో తాము వేసుకున్న ఫెన్సింగ్, మామిడి, ఆయిల్‌పామ్ మొక్కలను రెవెన్యూ, పోలీస్ అధికారులు బలవంతంగా తీసివేసిన ప్రాంతాన్ని బాధితులు బానోతు కృష్ణ, రామ్మూర్తి సంఘం నాయకులకు క్షేత్రస్థాయిలో చూపించారు. అనంతరం అదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, ఇతర సంఘ నాయకులతో కలిసి రాజేశ్‌నాయక్ మాట్లాడారు.ఒక్కటి కాదు, రెండు కాదు 45 ఏళ్ల కిందట గిరిజనులకు నాటి ప్రభుత్వం అసైన్డ్ పేరుతో భూములు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారికి పట్టాదారు పాస్ పుస్తకాలను కూడా ఆ తర్వాత ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 2010 సంవత్సరంలో ఇదే భూమిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కోవాలని ప్రయత్నం చేసిందని, ఇప్పుడు మరోసారి అదే ప్రయత్నం కొనసాగించడం జరిగిందన్నారు. ఒక్కరోజు ముందుగానే నోటీసులు ఇచ్చి గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసి రెవెన్యూ అధికారులు గిరిజనుల భూముల్లో ప్రభుత్వ భూమి స్థలంగా బోర్డు పెట్టడం సరికాదన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన బాధిత గిరిజనుడిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, అదే వ్యక్తి పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా ఉద్యోగం నుండి సైతం సస్పెండ్ చేయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.

# ఇక సర్పంచ్ ఎన్నికలను ఎవ్వరూ ఆపలేరు

**హైదరాబాద్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో సందడి నెలకొంది. ఇప్పటికే మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి అభ ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అత్యంత వెనుకబడిన కుల సంఘాల ప్రతినిధులు.. జీవో 46పై స్టే ఇవ్వా లని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అత్యంత వెనుక బడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్ల తరఫున న్యాయవాది గురువారం కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలపై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది.ఈ దశలో స్టే ఇవ్వలేం.శుక్రవారం (నవంబర్ 28) తెలంగాణ హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలైందని తెలిపింది. ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని పిటిషనర్లను ప్రశ్నించింది హైకోర్టు. ఈ విషయంపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంపై తదుపరి విచారణను 8 వారాలకు




వాయిదా వేసింది. హైకోర్టు స్టే నిరాకరించడంతో ఎన్నికల ప్రక్రియకు సజావుగా సాగేందుకు అవకాశం ఏర్పడింది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్14 రెండో విడత, డిసెంబర్ 17న మూడో విడత పోలింగ్ జరగనుంది. ఎన్నికలు సజావుగా సాగేలా లీగల్ సెల్.కాగా, గ్రామ పంచాయతీ ఎన్నికలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యం లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్?లో ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటు చేసింది. ఈ లీగల్ సెల్‌లో సూపరిం టెండెంట్ స్థాయి అధికారులను నియమించింది. ఈ మేరకు పంచాయ తీరాజ్ శాఖ డైరెక్టర్ గురువారం (నవంబర్ 27) ఉత్తర్వులు ఇచ్చారు. అనుకున్న సమయంలోపు ఎన్నికలు సజావుగా పూర్తిచేసే విధంగా ఈ లీగల్ సెల్ పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అందుకోసం లీగల్ సెల్.. జిల్లాలతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. గ్రామంలో ఎన్నికలపై హైకోర్టు స్టే..మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మహబూ బ్‌పట్నం సర్పంచ్ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు ఒక సర్పంచ్, మూడు వార్డు స్థానాలు ఎలా రిజర్వ్ చేశారంటూ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. కాగా, ఈ రిజర్వేషన్లు మార్చాలని గ్రామానికి చెందిన యాకూబ్, శ్రీకాంతాచారి, లింగయ్య, విజయ్, వెంకటమల్లు, పోలు నాగయ్య అనే వ్యక్తులు బుధవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని విచారించిన కోర్టు.. స్టే విధించింది.

# కోదాడ కోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**కోదాడ, నవంబర్ 28 :** కోదాడ నూతన కోర్టు పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పద్మావతి అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శుక్రవారం కోర్టు నూతన భవన పెండింగ్ బిల్లులు రూ.5 కోట్లు విడుదలైన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా



రోడ్లు, భవనాల అధికారులు, భవన నిర్మాణ కాంట్రాక్టర్ ను బిల్డింగ్ ప్రోగ్రెస్ రిపోర్టు ఇవ్వాలని, ఏ రోజుకు ఆ రోజు పనులు, వారం వారం పనులు ఎంతవరకు జరుగుతున్నాయో రిపోర్టు ఇవ్వాలని, బిల్డింగ్ నిర్మాణ మ్యాప్ ను ప్రదర్శించాలని ఆదేశించారు. పెండింగ్ బిల్లు రూ.5 కోట్లు విడుదలైనందున పనులు వేగవంతం చేయాలన్నారు. 4 కోర్టుల బిల్డింగ్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తామన్నారు. కోర్టు నిర్మాణం పూర్తి అయ్యేవరకు ప్రతి బిల్లు ఆపకుండా చూస్తానని, పనులు కూడా ఏకకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే కోదాడ కోర్టులో న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు న్యాయస్థానం కావాలని, మోతె మండలాన్ని కోదాడ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, నాగుబండి కృష్ణమూర్తి, ఈదుల కృష్ణయ్య, సిలివేరు వెంకటేశ్వర్లు,కె.ఎల్.ఎన్. ప్రసాద్, సహాయ కార్యదర్శి నయీమ్,కోశాధికారి కోడూరు వెంకటేశ్వర్లు,బండారు రమేష్ బాబు, వి.ధనలక్ష్మి, హుస్సేన్, నవీన్, చలం, కె.మురళి, గట్ల నర్సింహారావు, సంపేట సుధాకర్, రహీం, బెల్లంకొండ గోవర్ధన్, సీతారామరాజు, దావీదు, మిర్యాల మంగయ్య గౌడ్ పాల్గొన్నారు.

# ఢిల్లీలో తెలంగాణ పోలీసుల ఆపరేషన్

**హైదరాబాద్, నవంబర్ 28:** డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ఈగల్ టీమ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్, ఎన్‌సీబీ, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. న్యూఢిల్లీలోని 20 ప్రాంతాల్లో.. గడువు తీరిన 50 మందికిపైగా నైజీరియన్లు ఉంటున్నట్లు గుర్తించింది. వారిని ఈ టీమ్ అదుపులోకి తీసుకుంది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నం తదితర నగరాల్లో ఈ డ్రగ్స్‌తో సంబంధాలు ఉన్న కీలక నిందితులను అరెస్ట్ చేసింది.నాలుగు ప్రాంతాల్లో 5,340 ఎక్స్ సిటీ మాత్రలు, 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథాంఫెటమైన్‌ను సీజ్ చేసింది. ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలతోపాటు 16 డ్రగ్స్ కేంద్రాలను గుర్తించింది. ఇక నైజీరియాకు చెందిన 107 బ్యాంకు ఖాతాలు ఈగల్ టీమ్ స్తంభింప జేసింది. మల్నాడు రెస్టారెంట్, మహీంద్రా యూనివర్సిటీ కేసులో నైజీరియన్ నిక్‌ను అరెస్ట్ చేసింది.దేశవ్యాప్తంగా ఈ ముఠాతో దాదాపు 2 వేలకు పైగా డ్రగ్స్



వినియోగదారులు,పెడ్లర్లు ఉన్నట్లు ఈగల్ టీం గుర్తించింది. ఢిల్లీ నుంచి డ్రగ్స్ పార్శిళ్లు.. బూట్లు, దుస్తులు, కాస్మోటిక్ వస్తువులు, చెప్పులు మధ్యలో డ్రగ్స్ పెట్టి కొరియర్ ద్వారా సప్లై చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. శ్రీ మారుతి కొరియర్స్, డీటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్ రాకెట్, ఇండియా పోస్ట్, ఢిల్లీ వేరీ, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ తదితర కొరియర్స్ నెట్‌వర్క్‌ను ఈ నైజీరియన్ ముఠా ఉపయోగించినట్లు ఈ కేసు విచారణలో బహిర్గతమైంది.మరికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్‌కు ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ డ్రగ్స్ ఆపరేషన్‌ను ఛేదించింది. ఢిల్లీలో అరెస్ట్ చేసిన 50 మందిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఈ టీమ్ ఇప్పటికే చర్యలు చేపట్టింది. వీరిని హైదరాబాద్‌కు తరలించిన తర్వాత కోర్టులో హాజరుపరచనుంది. అనంతరం వీరిని మరింత లోతుగా విచారణ జరపనుందని తెలుస్తోంది. ఈ విచారణలో మరిన్నీ కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని ఈగల్ టీమ్ భావిస్తోంది. ఈ విచారణలో వీరు చెప్పే కీలక ఆధారాలతో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని సమాచారం.

# కేసీఆర్ దీక్షపై సోయి లేకుండా మాట్లాడుతున్నారు

**హైదరాబాద్, నవంబర్ 28:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద అవాకులు చవాకులు పేలినంత మాత్రాన ఆయన చరిత్ర మారదని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. 2009 నవంబర్ 29వ తేదీన నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చరిత్ర అని ఆయన అభివరి?ంచారు. ఈ దీక్షపై పలువురు సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొత్త



బిచ్చగాళ్లు పొద్దు ఎరగరు అన్నట్లుగా కొంత మంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రత్యేక రాష్ట్రం రాకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది?.. తెలంగాణ ప్రభుత్వం ఎక్కడిదంటూ ఈ సందరరేగా ఆ పార్టీ నేతలను తలసాని శ్రీనివాసయాదవ్ సూటిగా ప్రశ్నించారు.శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బతుకమ్మ పేరుతో ఆనాడు తమ ప్రభుత్వం చీరలు ప్రస్తుతం ఇందిరమ్మ చీరలంటూ పేరు మార్చారని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ చీరలు పంపిణీకి కేసీఆర్ తన పేరు పెట్టుకోలేదని గుర్తు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ దీక్షా దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి తల సారి స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్ర తెలియని వాళ్ళు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఖాతా తెరిచిన రేవంత్ రెడ్డి

**కొండారెడ్డిపల్లి:** తెలంగాణలో 42 శాతం బిసీ రిజర్వేషన్లపై కొనసాగుతున్న సందిగ్ధత నడుమ గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. గురువారం (నవంబర్ 27) నుంచి తొలి విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో.. గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్ పదవులపై కన్నేసిన కొందరు ఆశావాహులు.. పోటీ వద్దంటూ ఏకగ్రీవాల కోసం బేరసారాలు ప్రారంభించారు. గ్రామంలో గుడి, బడి వంటి వాటికి పెద్దమొత్తంలో నిధులిస్తామని చెబుతున్నారు. దీంతో గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరులో సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలుస్తోంది.కొండారెడ్డిపల్లి సర్పంచ్ ఏకగ్రీవం. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో సర్పంచ్ స్థానం ఎస్సీకి రిజర్వ్ చేశారు. దీంతో సర్పంచ్ పదవి కోసం 15 మంది




పోటీ పడ్డట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గ్రామంలోని పెద్దలంతా కలిసి సర్పంచ్ ఎన్నికను ఏకగ్రీవం చేసినట్లు సమాచారం. అయితే ఎన్నిక ఏకగ్రీవమైనప్పటికీ.. సర్పంచ్ పేరును అధికారికంగా ప్రకటించలేదు. సర్పంచ్ పదవిని ఆశిస్తున్న 15 మందిలో.. ఒకరి పేరును సీల్డ్ కవర్?లో ప్రకటించనున్నారని తెలుస్తోంది. దీంతో సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లి లో ఏ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం సాధి స్తారనే ఉత్కంఠకు తెరపడినట్లైంది. సీఎం రేవంత్ రెడ్డి తన సొంతూరుతో కాంగ్రెస్ పార్టీ ఖాతా ప్రారంభించారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.కొండారెడ్డిపల్లి మాత్రమే కాకుండా ఇప్పటికే కొన్ని గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ గ్రామ సర్పంచ్ స్థానాన్ని ఎస్టీకి రిజర్వ్ చేశారు. అయితే గ్రామంలో ఆ రిజర్వేషన్ కేటగిరీకి చెందిన ఎరుకలి భీమప్ప కుటుంబం మాత్రమే ఉంది. దీంతో ఆ ఫ్యామిలీకి జాక్‌పాట్ తగిలినట్లు అయింది. ఎరుకలి భీమప్పకు భార్య వెంకటమ్మ ఇద్దరు కుమారులు ఎల్లప్ప, మహేష్ ఉన్నారు. రిజర్వేషన్ల ప్రకారం సర్పంచ్‌తో పాటు ఎస్టీ జనరల్, ఎస్టీ మహిళ.. రెండు వార్డు రిజర్వేషన్లు వచ్చాయి. అంటే భీమప్ప కుటుంబం నుంచే సర్పంచ్‌తో పాటు ఇద్దరు వార్డు సభ్యుల ఎన్నిక దాదాపు ఏకగ్రీవమైంది.

# కాంగ్రెస్‌కి కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్న బీసీలు

**హనుమకొండ, నవంబర్ 28:** బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాగిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ విమర్శించారు. ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండలో ఎంపీ ఈటల రాజేందర్ ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు.పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుందామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన



మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు.హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాలకు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన తహసీల్దార్

**మహబూబాబాద్ :** భూ భారతి రికార్డుల్లో పేరును నమోదు చేయడానికి లంచం తీసుకుంటూ తహసీల్దార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామ శివారులోని పడమటి తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్యా బాలు అనే రైతు తన తండ్రి మరణించారు.భూక్యా స్వామి మ ృతి చెందడంతో తండ్రిపేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద భూ భారతి రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి తహసీల్దార్ వీరగంటి మహేందర్‌ను కలిశాడు. రూ.25వేల లంచంను డిమాండ్ చేశారు. దీంతో చేసేది లేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం 15 వేల రూపాయలు ఇస్తూ శుక్రవారం ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

TGTEL/25/A3750 ... నిజమే ...

నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్



**అమరావతి, నవంబర్ 28:** శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు శుభవార్త చెప్పారు. విమానాల్లో చెకింగ్ లేకుండా ఇరుముడి తీసుకెళ్లేందుకు అయ్యప్ప భక్తులకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. నేటి నుంచి అంటే శుక్రవారం (28-11-2025) నుంచి వచ్చే ఏడాది జనవరి 20వ తేదీ వరకు భక్తులకు ఈ వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఎయిర్‌పోర్ట్ భద్రతా సిబ్బందికి పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా అయ్యప్ప మాల వేసుకున్న భక్తులకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సూచించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా ఆయన వెల్లడించారు. దీనికి తన వీడియోను సైతం జత చేశారు. తాజాగా పౌర విమానయాన శాఖ మంత్రి తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు ఏటా లక్షలాది మంది భక్తులు వెళ్తుంటారు. వారు సైతం ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.

# అమరావతి కోసం రుణం ఆమోదించిన ప్రభుత్వం



**అమరావతి, నవంబర్ 28:** రాజధాని అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అమరావతి కోసం రూ.7,500 కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎన్ఏబీఎఫ్ఐడీ నుంచి ఈ రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదించింది. తీసుకోనున్న రూ.7,500 కోట్ల రుణానికి హామీ ఇస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. రాజధాని నిర్మాణం కోసం సీఆర్డీఏ కమిషనర్ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. ఈ నిధులను రాజధాని అమరావతి అభివృద్ధికి ఖర్చు చేయాలని ప్రభుత్వం నిబంధన విధించింది. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ కమిషనర్‌కు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను గురువారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేశ్ కుమార్ జారీ చేశారు.

# రాజకీయ పార్టీలకు భారీగా విరాళాలు

## టీడీపీ కంటే వైసీపీకి ఎక్కువ, ఎన్ని కోట్లంటే!



**అమరావతి, నవంబర్ 28:** ఆంధ్రప్రదేశ్‌లో పార్టీలకు సంబంధించిన విరాళాల లెక్క తేలింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలుగుదేశం పార్టీకి రూ.83 కోట్ల విరాళాలు అందాయి. పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు ఈ నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి అందించారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 29సీ(3) ప్రకారం, రాజకీయ పార్టీలు రూ.20 వేలకు మించిన విరాళాల వివరాలను తప్పనిసరిగా తెలియజేయాలి. ఈ నిబంధనల ప్రకారమే టీడీపీ తన ఆర్థిక నివేదికను సమర్పించింది. ఈ నివేదికను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మొత్తం 267 మంది దాతల నుంచి ఈ విరాళాలు వచ్చాయి. ఆసక్తికరంగా గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో టీడీపీకి వచ్చిన విరాళాలతో పోలిస్తే, 2024-25లో విరాళాల మొత్తం తగ్గింది. ఈ తగ్గుదల సుమారు రూ.17.15 కోట్లుగా ఉంది. మొత్తం 267 మంది దాతలు పార్టీకి ఆర్థిక సహాయం అందించారు. ఈ విరాళాలన్నీ పార్టీ ఖజానాకు చేరాయి. జనసేన పార్టీకి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.25.33 కోట్లకు పైగా విరాళాలు అందాయి. మొత్తం 175 మంది ఈ విరాళాలు ఇచ్చినట్లు పార్టీ కోశాధికారి ఎ.వెంకటరత్నం కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ప్రకారం జనసేన పార్టీకి వచ్చిన మొత్తం విరాళాల విలువ రూ.25,33,16,513. వైఎస్సార్‌సీపీ విషయానికి వస్తే.. ఆ పార్టీకి రూ.140.03 కోట్లు విరాళాలు అందాయి. వైఎస్సార్‌సీపీకి మొత్తం 37 మంది దాతల నుంచి రూ.140.03 కోట్ల విరాళాలు వచ్చాయి. పలు కంపెనీల నుంచి ఈ విరాళాలు వచ్చినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో కొత్తగా మరో 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్లు




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పాలనా వికేంద్రీకరణ, ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే లక్ష్యంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలాన్ని ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయించింది. దీనికి సంబంధించి గురువారం చంద్రబాబు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 26 జిల్లాల సంఖ్య కొత్తగా ఏర్పాటు కానున్న 3 జిల్లాలతో కలిపి 29కి చేరింది. ఈ నిర్ణయాలన్నీ జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు.

# దూసుకొస్తున్న దిత్వా తుఫాను

**అమరావతి, నవంబర్ 28:** శ్రీలంకలో మొదలైన దిత్వా తుఫాను ఏపీని తాకే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత అప్రమత్తం చేశారు. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిథిలావస్థ స్థితిలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ బృందాలు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని హోం మంత్రి అన్నారు. ఎక్కడా పాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. కోస్తా తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని సూచనలు చేశారు. ఈ క్రమంలో ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి సూచించారు. రైతాంగం వ్యవసాయ పనుల్లో



తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు. కాగా.. నైరుతీ బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతానికి ఇది శ్రీలంకకు 80 కిలోమీటర్ల దూరంలో, పుద్దుచ్చేరికి 480 కిలోమీటర్లు, చెన్నైకి 580 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన ఆరుగంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతోంది. ఎల్లుండి (ఈనెల 30) నైరుతీ బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, పుద్దుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో కోస్తా, రాయలసీమలో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెల్లకూడదని, రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. రేపు మధ్యాహ్నం నుంచి దిత్వా తుఫాను ప్రభావం కోస్తా జిల్లాల్లో, రాయలసీమలో ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు

# సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి

అమరావతి, నవంబరు28 : ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 34వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అమరావతి అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్లేందుకు కేంద్రప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని కోరారు. రాబోయే ఐదేళ్లు కేంద్రం రాష్ట్రానికి సహకరిస్తే నిలదొక్కుకోవటంతో పాటు దేశ ఆర్థిక ప్రగతికి వెన్నుముకగా నిలుస్తామని చెప్పుకొచ్చారు. రాజధాని అమరావతిలో (శుక్రవారం) ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు. మొత్తం 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూబీఐ, కెనరాబ్యాంక్, ఏపీ గ్రామీణ బ్యాంక్, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎల్ఐసీ, నాబార్డ్ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, నారాయణ, పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఆయా బ్యాంకుల చైర్మన్లు, సీఎండీలు ఉన్నతాధికారులు హాజరయ్యారుపోలవరం ప్రాజెక్టుకు సహకరించాలి. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. సముద్రంలో కలిసే మిగులు జలాలు వాడుకుని దేశానికి ఆర్థిక తోడ్పాటు ఇచ్చే పోలవరం అనుసంధాన ప్రాజెక్టుకు



సహకరించాలని నిర్మలాసీతారామన్‌ను కోరారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని సూచించారు. పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని.. అందుకు తగిన సహాయం అందించాలని విన్నవించారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు మరో రెండేళ్లు పొడిగించాలని నిర్మలాసీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు సీఎం చంద్రబాబు. జగన్ హయాంలో ఐదేళ్లు విధ్వంసం. 'ఏపీలో జగన్ హయాంలో ఐదేళు విధ్వంసం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చి రాజధాని పనులను పున:ప్రారంభించారు. కేంద్ర సహకారంతోనే అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2028 మార్చి నాటికి పూర్తిచేసేలా పనులు జరుగుతున్నాయి. పనుల వేగవంతానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్యకారణం. మాకంటే వేగంగా అమరావతికి రూ.15వేల కోట్ల నిధులు ఇచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థను నిర్మల గాడిన పెడుతూ వస్తున్నారు. ఇక్కడున్న ఫైనాన్షియల్ సిటీ దేశంలో ఎక్కడా లేదు. వినూత్నమైన నగరాన్ని నిర్మిస్తున్నాం. రూ.1,334 కోట్లతో 15 బ్యాంకులు, బీమా సంస్థలకు శంకుస్థాపనలు జరిగాయి. బ్యాంక్ కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండటంతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. 6,576 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎన్నో ఇబ్బందులు. 'వచ్చే ఏడాది మూడో లార్జెస్ట్ ఎకానమీగా దేశం మారబోతుంది. రాష్ట్ర విభజనతో పదేళ్లపాటు ఎన్నో ఇబ్బందులు పడ్డాం. అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాలేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీలో విధ్వంసం జరిగింది. వెంటిలేటర్‌పై ఉన్న ఏపీని నిర్మలా సీతారామన్ బయటకు తీసుకొచ్చారు. ఏపీ ఆర్థిక స్థితి ఇంకా ఎంతో కోలుకోవాల్సి ఉంది. అమరావతిని నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకుంటుంది. సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి తయారవుతుంది. 7 జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానం అవుతాయి. 2028 నాటికి అమరావతిలో అన్ని నిర్మాణాలు పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందిస్తాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# నిర్మలా సీతారామన్‌ను చూసి ఎంతో నేర్చుకోవాలి

**అమరావతి, నవంబర్ 28:** అమరావతిని ఆపడానికి అది ఎవరి ఇంట్లోనో లైట్ స్విచ్ కాదని.. పవర్ ఫుల్ ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన రాజధాని అని మంత్రి లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రాజధానిలో బ్యాంకులు, భీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం, పాలకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేవతల రాజధాని అమరావతిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయని విమర్శించారు. మూడు రాజధానులని మూడు ముక్కలాట ఆడి ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క వ్యక్తి కోసం రూ.450 కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టుకున్నారని అన్నారు. అయినా కూడా అక్కడి రైతులు ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అనే నినాదంతో పోరాడారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా జై అమరావతి నినాదంతో ముందుకు వెళ్లామని మంత్రి గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్‌లో నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ అని అన్నారు. మంగళగిరి చేనేత వస్త్రాలు ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలియజేశారు. స్త్రీ శక్తికి ప్రతిరూపం నిర్మలా సీతారామన్ అని అన్నారు. ఎంత



ఎదిగినా ఒదిగి ఉండాలన్నది నిర్మలాను చూసి ఎంతో నేర్చుకోవాలని తెలిపారు. ఏపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారన్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కూడా ఆదుకున్నారన్నారు. భారత్‌లో అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ విశాఖకు వస్తోందని.. దీనికి నిర్మలా సీతారామన్ అండగా నిలిచారని తెలిపారు. 15 బ్యాంకులు, బీమా కంపెనీలు రూ.1334 కోట్లతో తమ ప్రధాన కార్యాల యాలు ఏర్పాటు చేస్తున్నాయని అన్నారు. అన్ని బ్యాంక్ సర్వీసులు ఒకే చోట ఉండేలా బ్యాంకు స్ట్రీట్ ఏర్పాటవుతోందన్నారు. రాజధానిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని బ్యాంక్ స్ట్రీట్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా లావాదేవీలకు ఈ కార్యాలయాలు పనిచేస్తాయని వెల్లడించారు. అమరావతి రైతుల ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు త్రిసభ్య కమిటీ కృషి చేస్తోందన్నారు. గత 5 ఏళ్ల విధ్వంసం దృష్టిలో పెట్టుకుని రైతులు ఐకమత్యంగా అమరావతి అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి లోకేష్ కోరారు. రైతుల కోసం నిలబడతాం: డిప్యూటీ సీఎం పవన్కేంద్రం నుంచి వస్తున్న ఆర్థిక సాయం కాగితాలకే పరిమితం కాకుండా జరుగుతున్న ప్రతీ అభివృద్ధి ప్రజల కళ్ళకు కట్టేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసే బ్యాంక్ స్ట్రీట్.. ఆర్థిక కార్యకలాపాలను మరింత పెంచుతుందని తెలిపారు. ఆర్థిక కేంద్రంతో పాటు విద్య, పరిశోధన కేంద్రంగా అమరావతి ఎదుగుతుందని చెప్పుకొచ్చారు. రాష్ట్రాభివృద్ధికి వేసే ప్రతీ అడుగులో కేంద్ర తోడ్పాటు ఉంటోందన్నారు. బలమైన నాయకత్వం, అనుభవంతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రం కోసం నిలబడ్డ అమరావతి రైతుల కోసం తాము నిలబడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# పరకామణి కేసు వైవీ సుబ్బారెడ్డిని ప్రశ్నిస్తున్న సీఐడీ

**విజయవాడ, నవంబర్ 28:** పరకామణి కేసులో సీఐడీ విచారణకు మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈరోజు (శుక్రవారం) విజయవాడలోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న వైవీ సుబ్బారెడ్డిని అడిషనల్ డీజీ రవి శంకర్ అయ్యన్నర్ విచారించారు. రెండు గంటల పాటు విచారణ సాగగా.. వైవీ సుబ్బారెడ్డి స్టేట్‌మెంట్‌ను సీఐడీ అధికారులు రికార్డ్ చేశారు. రెండు రోజుల క్రితం టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి, సీఎస్‌వో నరసింహ కిషోర్‌లను సీఐడీ ప్రశ్నించిన విషయం తెలిసిందే. తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి కేసు డాక్యుమెంట్లను సీఐడీ కార్యాలయానికి అధికారులు తెప్పించుకున్నారు. డిసెంబర్ 2వ తేదీలోపు ఏపీ హైకోర్ట్‌లో కేసు నివేదికను సమర్పించాల్సి ఉంది. దీంతో ఈ కేసుకు సంబంధించి



సీఐడీ కసరత్తు ముమ్మరం చేసింది. కాగా.. విచారణ అనంతరం వైవీ మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి విషయంలో తనను సీఐడీ ప్రశ్నించిందని.. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని తెలిపారు. తన హయాంలో దొంగతనం జరిగిందని అడిగా రని అన్నారు. తన పిరియడ్ అయ్యాక ఇది బయట పడిందని ఆయన తెలిపారు. ఆరోజు ఈ విషయం ఎవరు దాచారో తనకు తెలి యదని చెప్పుకొచ్చారు. ఈ విచారణను రాజ కీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. టీటీడీ లడ్డూ, పరకామణి విషయంలో దోషులుగా చూడొద్దన్నారు. నిష్పక్షపాతంగా విచారణ చేసి దోషులను శిక్షించాలని కోరారు. విచారణకు అన్నివిధాలా సహకారం అందిస్తామని సీఐడీ అధికారులకు చెప్పామని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# ఏపీలో గ్రామ పంచాయతీల విభజన

**అమరావతి:** గ్రామ పంచాయతీలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీల విభజన, పునర్నిర్మాణంపై నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ సంబంధిత ఉత్తర్వులు గురువారం (నవంబర్ 27) జారీ చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని చెప్పారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కాగా, స్థానిక ఎన్నికలకు ముందు గ్రామ పంచాయతీల్లో.. గ్రామాలను విలీనం చేయడం, విభజించడం.. వంటి మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తుంటారు. ఆంధ్రప్రదేశ్‌లో సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవీ





కాలం 2026 మార్చి నాటికి ముగుస్తోంది. దీంతో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వానికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అక్టోబరు 22న లేఖ రాశారు. గ్రామ పంచాయతీ విభజనపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని లేఖలో పేర్కొన్నారు. అయితే ఎన్నికల సంఘం కమిషనర్ రాసిన లేఖపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. గ్రామ పంచాయతీల విభజనపైఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది. ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఒక పంచాయతీని రెండుగా విభజించడం, ఒక పంచాయతీలో ఉన్న గ్రామాలను మరో పంచాయతీలో కలపడం లేదా రెండు పంచాయతీలను విలీనం చేయడం వంటివి చేయడానికి అవకాశం ఏర్పడింది. సంస్థల్లో కలపడం వంటివి చేయడానికి వీలు కలుగుతుంది. అయితే ఈ మార్పులు చేయాలంటే పాలకవర్గ సభ్యులు తీర్మానాలు చేయాల్సి ఉంటుంది. పాలకవర్గం లేని పంచాయతీల్లో.. స్పెషల్ ఆఫీసర్

# కరీంనగర్ టు టీమిండియా.. ఇప్పుడు డబ్ల్యూపీఎల్ వేలంలో రూ.2.40కోట్లు



మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ మెగా వేలంలో సీనియర్లు కోట్లు కొల్లగొట్టారు. భారత ఆల్‌రౌండర్ దీప్తి శర్మ రూ.3.20 కోట్లతో రికార్డు నెలకొల్పగా.. వెటరన్ పేసర్ శిఖా పాండే సైతం భారీ ధర పలికింది. టీ20ల్లో అనుభవజ్ఞురాలైన ఈ స్పీడ్‌స్టర్ కోసం ఆర్సీబీ, యూపీ వారియర్స్ పోటీపడ్డాయి. కానీ, చివరకు యూపీ రూ.2.40 కోట్లు భారీ ధరకు కొనేసింది. 'ఓల్డ్ ఈజ్ గోల్డ్' అనే నానుడికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది శిఖా. ఇంతకూ ఈ మీడియం పేసర్ పుట్టింది మన కరీంనగర్‌లో. మరి.. కరీంనగర్ టు టీమిండియా ప్లేయర్‌గా తన ప్రయాణం ఎలా సాగిందో తెలుసా..?డబ్ల్యూపీఎల్ వేలంలో ఎవరూ ఊహించని విధంగా శిఖా పాండే భారీ ధర పలికింది. దీప్తి శర్మ తర్వాత అత్యధిక ప్రైజ్ పట్టేసిన భారత క్రికెటర్ ఆమెనే. ఈ మెగా టోర్నీలో మూడు సీజన్లు ఢిల్లీ క్యాపిటల్స్‌(కు ఆడిన శిఖా కోసం వేలంలో ఫ్రాంచైజీల మధ్య టగ్ ఆఫ్ వార్ నడించింది. విదేశీ లీగ్స్(బిగ్‌బాష్ లీగ్, కరీబియన్ ప్రీమియర్ లీగ్, విమెన్స్ సూపర్ స్మాష్)లో ఆడుతూ మంచి ఫామ్‌లో ఉన్న ఆమెను చివరకు యూపీ వారియర్స్ రూ.2.40 కోట్లకు దక్కించుకుంది. నాలుగో సీజన్‌లో కొత్త జట్టుకు ఆడడంపై శిఖా సంతోషం వ్యక్తం చేసింది.'వేలం గురించి నిన్నటి నుంచి ఆసక్తిగా ఎదురుచూశా. అయితే.. ఏం జరిగితే అది జరుగుతుందని మనసుకు సర్ది చెప్పాను. గత మూడు సీజన్లు నేను చాలా కష్టపడ్డాను. ఇప్పుడు యూపీ వారియర్స్ ఫ్యామిలీలో చేరుతున్నందుకు సంతోషంగా ఉంది. కొత్తటీమ్‌కు ఆడనుండడం కచ్చితంగా సరికొత్త ఫీలింగ్. డబ్ల్యూపీఎల్‌లో మూడేళ్లు నాకు అవకాశం కల్పించిన ఢిల్లీ ఫ్రాంచైజీకి కృతజ్ఞతలు. ఇక యూపీలోని చాలామందితో నేను కలిసి ఆడాను. మేగ్ లానింగ్‌కు కెప్టెన్సీ ఇస్తారని అనుకుంటున్నా' అని 36 ఏళ్ల శిఖా చెప్పింది. డబ్ల్యూపీఎల్‌లో బౌలింగ్ రికార్డు విషయానికొస్తే ఊహించని విధంగా శిఖా పాండే భారీ ధర పలికింది. దీప్తి శర్మ తర్వాత ఆరో అత్యధిక వికెట్ టేకర్‌గా నిలిచింది శిఖా. మూడు సీజన్లలో ఢిల్లీ తరఫున 27 మ్యాచులు ఆడిన తను 30 వికెట్లు తీసింది.డ్రికి బదిలీ కావడంతో.కరీంనగర్‌లోని రామగుండంలో జన్మించిన శిఖా.. హిందీ టీచర్ తండ్రి సుభాష్ పాండే గోవాకు బదిలీ కావడంతో అక్కడే పెరిగింది. గోవా తరఫునే అంతరాష్ట్ర టోర్నీల్లో ఆడిన ఆమె.. ఆ తర్వాత కెప్టెన్‌గా ఎదిగింది. దేశవాళీలో మెరిసిన శిఖా 2014లో బంగ్లాదేశ్‌పై అరంగేట్రం చేసింది. తద్వారా గోవా నుంచి భారత జట్టుకు ఎంపికైన తొలి మహిళా క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పింది. తొమ్మిదేళ్లపాటు భారత క్రికెట్‌కు విశేష సేవలందించిందీ మీడియం పేసర్. రెండేళ్ల క్రితం చివరిసారి టీమిండియా జెర్సీ వేసుకున్న ఆమె ప్రస్తుతం ఫ్రాంచైజీ క్రికెట్‌లో రాణిస్తోంది. ఆటలోనే కాదు చదువులోనూ తను చురుకైన విద్యార్థి. గోవాలోనే ఇంజనీరింగ్ డిగ్రీ చదివిన శిఖా.. తర్వాత భారత వైమానిక దళంలోనూ కొన్నాళ్లు పనిచేసింది.

# గంభీర్ మార్పు ఉండదు!




హెడ్‌కోచ్‌కు మద్దతుగా బీసీసీఐ స్వదేశంలో రెండు వైట్‌వాష్‌లను ఎదుర్కొని తీవ్ర విమర్శల పాలవుతున్న టీమ్‌ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ విషయంలో బీసీసీఐ తక్షణ నిర్ణయాలేమీ తీసుకోవాలని అనుకోవడం లేదు. ప్రస్తుతం జట్టు సీనియర్ల సేవలను కోల్పోయి పరివర్తన దశలో ఉన్న నేపథ్యంలో అలాంటి సాహసాలేమీ చేయబోదని బోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు.దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఓటమి అనంతరం బీసీసీఐ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ.. 'ప్రస్తుత పరిస్థితుల్లో గంభీర్‌ను మార్చాలని మేం (బీసీసీఐ) భావించడం లేదు. అతడు జట్టును పునర్నిర్మిస్తున్నాడు. గౌతీ కాంట్రాక్టు 2027 వరల్డ్ కప్ దాకా ఉంది. దక్షిణాఫ్రికా సిరీస్ ముగిశాక జట్టు మేనేజ్‌మెంట్, సెలెక్టర్లతో సమావేశం ఉంటుంది' అని తెలిపాడు.ఇదిలాఉండగా భారత జట్టు ప్రదర్శనపై ఇంటాబయటా విమర్శలను ఎదుర్కుంటున్న గౌతీకి దిగ్గజ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, రవిచంద్రన్ అశ్విన్ మద్దతుగా నిలిచారు. జట్టులో కోచ్ పాత్ర చాలా పరిమితమని..మైదానంలో ఆడాల్సింది ఆటగాళ్లే అని, వాళ్లు విఫలమైతే గంభీర్‌ను టార్గెట్ చేయడం తగదన్నారు.–

# బుడ్డోడికి బంపర్ ఆఫర్ అండర్-19 ఆసియా కప్‌లో చోటు కెప్టెన్‌గా 17 ఏళ్ల స్టార్

: భారత క్రికెట్ భవిష్యత్తుకు పునాది వేసే టోర్నమెంట్లలో ఒకటైన అండర్–19 ఆసియా కప్ కోసం టీమిండియా జట్టును ప్రకటించారు. యువ క్రికెట్‌లో ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా ఉన్న, 14 ఏళ్ల సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. డిసెంబర్ 12 నుంచి 21 వరకు దుబాయ్‌లో జరగనున్న ఈ వన్డే టోర్నమెంట్, వచ్చే ఏడాది జరగబోయే అండర్–19 ప్రపంచకప్‌కు సన్నాహకంగా కూడా ఉపయోగపడుతుంది. అయితే జట్టులో అత్యంత ఆకర్షణ అయిన వైభవ్ సూర్యవంశీకి కాకుండా, 17 ఏళ్ల మరో యువ ఆటగాడికి కెప్టెన్సీ దక్కిందిబీసీసీఐ నవంబర్ 28, శుక్రవారం నాడు అండర్–19 ఆసియా కప్ 2025 కోసం భారత స్క్వాడ్‌ను ప్రకటించింది. ఈ టోర్నమెంట్‌కు 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేయగా, నలుగురిని స్టాండ్‌బైగా సెలక్ట్ చేశారు. ఈ జట్టులో అందరి దృష్టిని ఆకర్షించిన ఆటగాడు వైభవ్ సూర్యవంశీ.అయితే జట్టు పగ్గాలను 14 ఏళ్ల వైభవ్‌కు కాకుండా, జట్టులో సీనియర్‌గా ఉన్న 17 ఏళ్ల ఆయుష్ మాత్రేకు అప్పగించారు. ఈ ఏడాది జూలైలో ఇంగ్లాండ్ పర్యటనలో కూడా ఆయుష్ అండర్–19 జట్టుకు నాయకత్వం వహించాడు. వైస్ కెప్టెన్సీ బాధ్యతలను విహాన్ మల్హోత్రాకు అప్పగించారు.ఈ స్క్వాడ్‌లో అత్యంత ముఖ్యమైన ఆటగాడు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ. గతంలో ఆసియా కప్ రైజింగ్ స్టార్ లాంటి టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన చేసిన వైభవ్, ఇప్పుడు అండర్–19 ఆసియా కప్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమయ్యాడు. వైభవ్ ఈ టోర్నమెంట్‌లో కూడా ఓపెనర్‌గా బాధ్యతలు తీసుకుని, జట్టుకు వేగవంతమైన ఆరంభాన్ని ఇవ్వాలని చూస్తున్నాడు.గత ఇంగ్లాండ్ పర్యటనలో వైభవ్.. మెన్స్ యూత్ వన్డేలలో అతి చిన్న వయసులో సెంచరీ చేసిన బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. కేవలం 52 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్, ఆసియా కప్‌లోనూ అలాంటి అద్భుతాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు.భారత అండర్–19 స్క్వాడ్‌ఆయుష్ మాత్రే(కెప్టెన్), విహాన్ మల్హోత్రా(వైస్–కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుండూ (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్, యువరాజ్ గోహిల్, కనిష్క్ చౌహాన్, ఖిలన్ ఎ పటేల్, నమన్ పుష్పక్, డి దీపేష్, హెనిల్ పటేల్, కిషన్ కుమార్ సింగ్, ఉద్ధవ్ మోహన్





, ఐరాన్ జార్జ్, రాహుల్ కుమార్, హేమ్‌చుదేశన్ జె, బికె కిషోర్, ఆదిత్య రావత్భారత్ షెడ్యూల్, ప్రత్యర్థులు టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. భారత్, పాకిస్థాన్‌లు గ్రూప్ లో ఉన్నాయి.గ్రూప్ భారత్, పాకిస్థాన్, రెండు క్వాలిఫైయర్ జటుగ్రూప్ : శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒక క్వాలిఫైయర్ జట్టు.

# ఈ పోస్టాఫీస్ పథకాల్లో డబ్బు డబుల్ మహిళలకు ప్రతినెల ఆదాయం




మన దేశంలో మహిళలు ఇప్పుడు ఆర్థిక విషయాలపై బాగా ఫోకస్ పెడుతున్నారు. మార్కెట్ రిస్క్ లేకుండా, ప్రభుత్వం హామీ ఇచ్చే పొదుపు పథకాలకు 2025లో డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో అత్యంత సురక్షితమైన పోస్టాఫీస్ పథకాలు మహిళలకు బెస్ట్ ఆప్షన్‌గా నిలుస్తున్నాం ఋ. పోస్టాఫీసు పథకాలపై వడ్డీ రేట్లు ప్రస్తుతం 7శాతం నుండి 8.2శాతం మధ్య ఉన్నాయి. అంతేకాకుండా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపు అవకాశాలు కూడా ఉన్నాయి. సుకన్య సమృద్ధి యోజన: ఆడపిల్లల భవిష్యత్తు కోసం ఉద్దేశించిన ఈ పథకం, పోస్టాఫీస్ పథకాలలోకెల్లా అత్యధికంగా 8.2శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 10 ఏళ్ల లోపు బాలికల తల్లిదండ్రులు ఈ ఖాతాను తెరవవచ్చు. సంవత్సరానికి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడిపై పన్ను మినహాయింపు ఉంటుంది.సుకన్య సమృద్ధి యోజన: ఆడపిల్లల భవిష్యత్తు కోసం ఉద్దేశించిన ఈ పథకం, పోస్టాఫీస్ పథకాలలోకెల్లా అత్యధికంగా 8.2శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 10 ఏళ్ల లోపు బాలికల తల్లిదండ్రులు ఈ ఖాతాను తెరవవచ్చు. సంవత్సరానికి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడిపై పన్ను మినహాయింపు ఉంటుంది.మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్: ఇది మహిళలు లేదా బాలికల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన కేవలం రెండేళ్ల కాలపరిమితి పథకం. ఇది 7.5శాతం హామీ వడ్డీ రేటును అందించింది. అయితే ఈ పథకంలో మార్చి 31వరకు మాత్రమే పెట్టుబడులు స్వీకరించారు. అంతకుముందు పెట్టుబడి పెట్టిన మహిళలు గడువు ముగిసే వరకు రాబడిని పొందుతారు.మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్: ఇది మహిళలు లేదా బాలికల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన కేవలం రెండేళ్ల కాలపరిమితి పథకం. ఇది 7.5శాతం హామీ వడ్డీ రేటును అందించింది. అయితే ఈ పథకంలో మార్చి 31వరకు మాత్రమే పెట్టుబడులు స్వీకరించారు. అంతకుముందు పెట్టుబడి పెట్టిన మహిళలు గడువు ముగిసే వరకు రాబడిని పొందుతారు.మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్: ఇది మహిళలు లేదా బాలికల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన కేవలం రెండేళ్ల కాలపరిమితి పథకం. ఇది 7.5శాతం హామీ వడ్డీ రేటును అందించింది. అయితే ఈ పథకంలో మార్చి 31వరకు మాత్రమే పెట్టుబడులు స్వీకరించారు. అంతకుముందు పెట్టుబడి పెట్టిన మహిళలు గడువు ముగిసే వరకు రాబడిని పొందుతారు.మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్: ఇది మహిళలు లేదా బాలికల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన కేవలం రెండేళ్ల కాలపరిమితి పథకం. ఇది 7.5శాతం హామీ వడ్డీ రేటును అందించింది. అయితే ఈ పథకంలో మార్చి 31వరకు మాత్రమే పెట్టుబడులు స్వీకరించారు. అంతకుముందు పెట్టుబడి పెట్టిన మహిళలు గడువు ముగిసే వరకు రాబడిని పొందుతారు.జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం: ఇది ఉద్యోగ మహిళలు, చిన్న వ్యాపారస్తులకు అనువైన ఐదేళ్ల పథకం. ఇది 7.7శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఇందులో చక్రవడ్డీ కూడా లభిస్తుంది. సెక్షన్ 80%జ% కింద పన్ను ప్రయోజనం కూడా లభిస్తుంది.జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం: ఇది ఉద్యోగ మహిళలు, చిన్న వ్యాపారస్తులకు అనువైన ఐదేళ్ల పథకం. ఇది 7.7శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఇందులో చక్రవడ్డీ కూడా లభిస్తుంది. సెక్షన్ 80%జ% కింద పన్ను ప్రయోజనం కూడా లభిస్తుంది.పోస్టాఫీస్ నెలవారీ ఆదాయ పథకం: ప్రతి నెలా స్థిరంగా ఆదాయం కావాలనుకునే మహిళలు లేదా పదవీ విరమణ చేసిన వారికి ఇది చాలా మంచి పథకం. ఒకేసారి డబ్బు డిపాజిట్ చేయడం ద్వారా ఐదేళ్ల పాటు ప్రతి నెలా 7.4శాతం వడ్డీ రేటుతో స్థిర ఆదాయాన్ని పొందవచ్చు.పోస్టాఫీస్ నెలవారీ ఆదాయ పథకం ప్రతి నెలా స్థిరంగా ఆదాయం కావాలనుకునే మహిళలు లేదా పదవీ విరమణ చేసిన వారికి ఇది చాలా మంచి పథకం. ఒకేసారి డబ్బు డిపాజిట్ చేయడం ద్వారా ఐదేళ్ల పాటు ప్రతి నెలా 7.4శాతం వడ్డీ రేటుతో స్థిర ఆదాయాన్ని పొందవచ్చు.సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్: ఇది 60 ఏళ్లు పైబడిన సీనియర్ మహిళల కోసం ఈ పథకం తీసుకొచ్చారు. అత్యధికంగా 8.2శాతం వడ్డీ రేటును అందిస్తూ, ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీని చెల్లిస్తారు.సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్: ఇది 60 ఏళ్లు పైబడిన సీనియర్ మహిళల కోసం ఈ పథకం తీసుకొచ్చారు. అత్యధికంగా 8.2శాతం వడ్డీ రేటును అందిస్తూ, ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీని చెల్లిస్తారు.

# మళ్లీ రూ.1 లక్ష 30 వేలకు చేరువలో



మళ్లీ బంగారం ధరలకు రెక్కలొస్తున్నాయి. ధరలు తగ్గినట్లే తగ్గి దూసుకుపోతోంది. శుక్రవారం ఉదయం 10 గంటల సమయానికి అప్‌డేట్ అయిన ధరల ప్రకారం.. తులం బంగారంపై ఏకంగా 710 రూపాయలు పెరిగింది. అదే వెండి ధరపై 3 వేల రూపాయల వరకు పెరిగింది. వెండి ధర నిన్నటి నుంచి కిలోపై ఏకంగా 7 వేల రూపాయల వరకు ఎగబాకింది. నిన్న ఒక్క రోజు రూ.4000 పెరుగగా, ఇప్పుడు రూ.3000 పెరిగింది. ఇప్పుడు కిలో వెండి ధర రూ.1,83,000 వద్ద కొనసాగుతోంది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,28,460 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,17,750 వద్ద ఉంది. ఇలా బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి ఒక్కసారిగా పెరిగింది.ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,28,460 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,17,750 వద్ద ఉంది. ఇలా బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి ఒక్కసారిగా పెరిగింది. భారతదేశంలో బంగారం ధరలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ బంగారం ధరలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే భారతదేశం దాదాపు అన్ని బంగారు అవసరాలను దిగుమతి చేసుకుంటుంది. ప్రపంచ మార్కెట్లో బంగారం ధర పెరిగినప్పుడు లేదా తగ్గినప్పుడు, అది భారత రేటును ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. భారతదేశంలో బంగారం ధరలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ బంగారం ధరలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే భారతదేశం దాదాపు అన్ని బంగారు అవసరాలను దిగుమతి చేసుకుంటుంది. ప్రపంచ మార్కెట్లో బంగారం ధర అదనంగా డాలర్–రూపాయి మారకం రేటు, దిగుమతి సుంకాలు, , ఆభరణాల వ్యాపారుల తయారీ ఖర్చులు, స్థానిక డిమాండ్, సరఫరా కూడా ధరలను ప్రభావితం చేస్తాయి.అదనంగా డాలర్–రూపాయి మారకం రేటు, దిగుమతి సుంకాలు, , ఆభరణాల వ్యాపారుల తయారీ ఖర్చులు, స్థానిక డిమాండ్, సరఫరా కూడా ధరలను ప్రభావితం చేస్తాయి.రూపాయి బలహీనపడటం వల్ల బంగారం దిగుమతులు మరింత ఖరీదైనవి అవుతాయి. దీంతో దేశీయ ధరలు పెరుగుతాయి. వివాహాలు, పండుగ సీజన్లలో డిమాండ్ పెరగడం కూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తుంది.రూపాయి బలహీనపడటం వల్ల బంగారం దిగుమతులు మరింత ఖరీదైనవి అవుతాయి. దీంతో దేశీయ ధరలు పెరుగుతాయి. వివాహాలు, పండుగ డిమాండ్ పెరగడం కూడా ధరల పెరుగుదలకు దోహదం చేస్తుంది.

# కేవలం ఏడాదికి 20 రూపాయల ప్రీమియంతో 2 లక్షల బీమా




అధిక ప్రీమియం కారణంగా చాలా మంది బీమా తీసుకోలేరు. అటువంటి పరిస్థితిలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం సామాన్య ప్రజలకు ఎంతో మేలు కలుగుతోంది. పేదలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చింది. వాటిలో ఒకటి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (%ూమీమీద్%). ఈ పథకం కింద పాలసీదారుడు రూ.2 లక్షల బీమా కవర్ పొందుతారు. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే వారు ఈ కవర్ కోసం ఖరీదైన ప్రీమియంలు చెల్లించాల్సిన అవసరం లేదు. బదులుగా వారు ప్రతి సంవత్సరం కేవలం రూ.20 మాత్రమే చెల్లించాలి. ఈ బీమా పథకం ప్రయోజనాన్ని ఎవరు? ఎలా పొందవచ్చో తెలుసుకుందాం.ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన సామాజిక భద్రతా పథకం. ఇది తక్కువ ఆదాయ ప్రజలకు ప్రమాద బీమా రక్షణను అందిస్తుంది. ఇది భారత ప్రభుత్వం పేదల కోసం ప్రారంభించిన బీమా పథకం. ఈ పథకం కింద ఎవరైనా ప్రమాదం కారణంగా మరణిస్తే లేదా అంగవైకల్యానికి గురైతే వారికి రూ.2 లక్షల వరకు కవరేజ్ లభిస్తుంది. ఈ పథకానికి వార్షిక ప్రీమియం రూ.20, అంటే నెలవారీ ఖర్చు రూ.2 కంటే తక్కువగా ఉంటుంది.ఇది కూడా చదవండి: 2026 : ఉద్యోగులు, విద్యార్థుల గుడ్‌న్యూస్.. వచ్చే ఏడాది భారీగా సెలవులు.. జాబితా విడుదలఈ పథకాన్ని ఏ వయసు వారు పొందవచ్చు?ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన లో చేరడానికి, వ్యక్తులు 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి.బా చేరడానికి, వ్యక్తుల్యాంకు ఖాతా అవసరం:ఈ పథకానికి ఏదైనా బ్యాంకు లేదా పోస్టాఫీసులో పొదుపు ఖాతా అవసరం. మీకు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉంటే, మీరు ఒకదానితో మాత్రమే నమోదు చేసుకోవచ్చు.ప్రీమియం ఎలా చెల్లించబడుతుంది ?బీమా ప్రీమియం మీ ఖాతా నుండి ఆటో–డెబిట్ వ్యవస్థ ద్వారా స్వయంచాలకంగా డెబిట్ అవుతుంది

శనివారం,
నవంబర్ 29, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
8

# మెగాస్టార్ అభిమానులకు సారీ చెప్పిన హీరోయిన్ కీర్తి సురేష్!



తెలుగు సినిమా పరిశ్రమలో ఒక చిన్న వ్యాఖ్య మాత్రమే ఎలా పెద్ద వివాదంగా మారిపోతుందో%ౌ% ఇటీవల కీర్తి సురేష్ ద్వారా మళ్లీ చూశాం. మెగాస్టార్ చిరంజీవి, దళపతి విజయ్ మధ్య డాన్స్‌ను పోలుస్తూ ఆమె చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో భూకంపాన్ని తలపించాయనే చెప్పాలి . చిరంజీవి అభిమానులు ట్రోలింగ్స్ మొదలుపెట్టారు.వాటిపై కీర్తి సురేష్ తన 'రివాల్వర్ రీటా' చిత్ర ప్రమోషన్స్ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ మీట్‌లో స్పందించింది. "చిరంజీవి గారి అభిమానులను బాధపెట్టి ఉంటే నేను క్షమాపణలు చెబుతున్నాను" అంటూ ఆమె స్పష్టత ఇచ్చింది. ఇది కేవలం ఒక క్లారిఫికేషన్ కాదు, సెలబ్రిటీల మధ్య ఫ్యాన్ వార్స్‌ల ప్రస్తుత ట్రెండ్‌ను కూడా రిఫ్లెక్ట్ చేస్తుంది.గతంలో 'రఘు తాత' చిత్ర ప్రమోషన్స్ సందర్భంగా జరిగిన ఒక ఇంటర్వ్యూలో కీర్తి సురేష్‌కు "చిరంజీవి, విజయ్ ఇద్దరిలో ఎవరు బెస్ట్ డ్యాన్సర్?" అని ప్రశ్న వచ్చింది. ఆమె స్పాంటేనియస్‌గా "విజయ్ సర్" అని చెప్పింది. ఆ మాటలు వైరల్ అవ్వగానే మెగా అభిమానులు ఆగ్రహంతో రగిలిపోయారు. "డాన్స్‌కు ఫేమస్ మెగాస్టార్. అటువంటిది ఆమె ఎలా విజయ్ పేరు చెబుతుంది?" అంటూ ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రోలింగ్ మొదలెట్టారు. విజయ్ అభిమానులు కూడా డిఫెండ్ చేస్తూ ఫ్యాన్ వార్ మొదలైంది. ఇది 2024లో మొదలైనా, 2025 నవంబర్ 26న 'రివాల్వర్ రీటా' ప్రెస్ మీట్ వరకు కొనసాగింది.కీర్తి సురేష్ తన స్పందనలో మొదట హాస్యంగా మొదలుపెట్టింది. "నేను చిన్నప్పటి నుంచి విజయ్ సర్‌ను చూస్తూ పెరిగాను. ఆయన డాన్స్ నాకు ఇష్టం, అది నా ఛాయిస్. కానీ చిరంజీవి గారు కూడా లెజెండ్. ఆయనకు ఈ విషయం తెలుసు!" అంటూ చెప్పింది. ఆమె 'భోళాశంకర్' సినిమా షూటింగ్ సమయంలో చిరంజీవితో ఈ విషయం గురించి సరదాగా మాట్లాడానని, ఆయన స్పోర్టివ్‌గా స్వీకరించారని వెల్లడించింది. "ఆయనతో పని చేస్తుంటే 'సర్, విజయ్ డాన్స్ సూపర్' అని చెప్పేదాన్ని. ఆయన నవ్వేసి 'అరేయ్, నీ ఇష్టం అన్నారు" అంటూ గుర్తుచేసుకుంది. ఆమె మాటల్లో ఎవరినీ తక్కువ చేయాలని ఉద్దేశం లేదని స్పష్టం చేసింది.కీర్తి సురేష్ తన కెరీర్‌లో ఎలాంటి వివాదాలకు చోటివ్వలేదు. మలయాళం, తమిళం, తెలుగులో 50కి పైగా చిత్రాల్లో నటించిన ఆమె, 'మహానటి'తో నేషనల్ అవార్డ్ సాధించిన స్టార్. ఆమె తల్లి మేనకా కూడా చిరంజీవితో పని చేసిన నటి కావడం విశేషం. "చిరంజీవి గారు దేశంలోనే అతి పెద్ద స్టార్లలో ఒకరు. ఎవరూ తక్కువ కాదు, ఇద్దరూ లెజెండ్స్" అంటూ ఆమె రెస్పెక్ట్ చూపింది. ఈ క్షమాపణ తర్వాత అభిమానులు కొంత కూల్ అయినట్టు కనిపిస్తోంది. కొందరు "కీర్తి సారీ చెప్పింది, మంచిదే" అంటూ సపోర్ట్ చేస్తున్నారు.ఇప్పుడు అన్ని చూపులు 'రివాల్వర్ రీటా'పైనే. నవంబర్ 28న విడుదలయ్యే ఈ డార్క్ కామెడీలో కీర్తి టైటిల్ రోల్‌లో అలరిస్తుందని ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఈ వివాదం ఆమె కెరీర్‌కు మైనస్ కాకుండా, ప్లస్ అవుతుందని అంచనా. కీర్తి సురేష్ మాటల్లోనే చెప్పాలంటే%ౌ% "నా ఇష్టం నా ఛాయిస్, కానీ ఎవరినీ బాధపెట్టాలనే ఉద్దేశం లేదు!" ఇలాంటి ఓపెన్‌నెస్‌తోనే ఆమె మరిన్ని హృదయాలను గెలుచుకుంటుంది.

# లవ్ ఫెయిల్యూర్ కథలే ఎక్కువ హీరో ధనుష్



కోలీవుడ్ స్టార్ ధనుష్ నటించే ఎక్కువ సినిమాలు లవ్‌స్టోరీలు, అందులోనూ లవ్ ఫెయిల్యూర్ ఎక్కువగా ఉంటాయి. నిజానికి ఆ పాత్రల్లో ధనుష్? చాలా సహజంగా నటిస్తారు. తాజాగా ఈ కథల ఎంపిక వెనకున్న రహస్యం ఏంటో ఆయనే స్వయంగా పంచుకున్నారు. ధనుష్, కృతిసనన్ జంటగా నటిస్తున్న 'తేరే ఇష్క్ మేన్' ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ ప్రమోషన్స్‌లో డైరెక్టర్ ఆనంద్ ఎల్ రాయ్, హీరోయిన్ కృతి సనన్‌లతో కలిసి పాల్గొంటున్నారు ధనుష్. గతంలో రాంఝనా (2013), అత్రంగి రే (2021) సినిమాల్లోనూ ధనుష్ లవ్ ఫెయిల్యూర్ పాత్రలే పోషించాడు. తాజాగా ఈ విషయంపై ధనుష్‌మాట్లాడుతూ 'నేను ఆనంద్‌ని అడిగాను. నన్ను ఇలాంటి కథలకే ఎందుకు పిలుస్తావు అని. కానీ దానికి ఆనంద్ చెప్పిన సమాధానం నన్ను ఆశ్చర్యపరిచింది. నాకు పర్ఫెక్ట్ లవ్ ఫెయిల్యూర్ ఫేస్ ఉంది అన్నారు. కృతి కూడా అవును అవును! అంటూ తల ఊపేసింది. దాంతో ఆరోజు నేను ఇంటికి వెళ్లాక అద్దం ముందు నిల్చుని చూసుకున్నాను. ఏంట్రా ఇది నా ముఖంటో లవ్? ఫెయిల్యూర్? అని రాసి ఉందా ఏంటి అని ఆలోచించా' అంటూ తన కథల ఎంపిక రహస్యాన్ని పంచుకున్నారు.ధనుష్ నటించిన 'రాంఝానా'లో కుందన్, 'అత్రంగి రే'లో విక్కీ, ఇప్పుడు 'తేరే ఇష్క్ మేన్'లో శంకర్%ౌ% అన్నీ ఒకే తరహా ఎమోషనల్ బ్రోకెన్ లవర్స్! 'ఈ మాత్రం ముఖం ఉంటే ప్రేక్షకులు ఆటోమాటిక్‌గా బాధపడతారు, ఏడుస్తారు, ఫైనల్‌గా క్లాప్స్ కొడతారు!' అంటూ ధనుష్ తనకు తానే చెప్పుకున్నారట. సాధారణ హ్యాండ్‌సమ్ హీరోల్లా కాకుండా, తన 'లవ్ ఫెయిల్యూర్ ఫేస్'నే బ్రాండ్‌గా మార్చుకుని పాన్ ఇండియా స్టార్ అయిపోయారు.కుందన్ వంటి పాత్రలను పోషించడానికి జాగ్రత్త, సమతుల్యత అవసరమని ధనుష్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. 'రాంఝానా' మామూలుగానే కనిపిస్తుంది, కానీ పోషించడానికి చాలా క్లిష్టమైన పాత్ర. కొందరు కుందన్‌ను ఇష్టపడకపోవచ్చు కానీ ఆ పాత్ర పోషించడానికి చాలా సాధన, హోంవర్క్ చేశానంటూ లవ్? ఫెయిల్యూర్? పాత్రలు పోషించడం వెనకున్న కష్టాన్ని పంచుకున్నారు ధనుష్?. మరి 'తేరే ఇష్క్ మేన్'లో శంకర్?గా ఎలా అలరిస్తారో చూడాలి!

## 4నెలల్లో 4 సినిమాలు యంగ్ బ్యూటీ



టాలీవుడ్‌లో అడుగుపెట్టింది మొదలు వరుస హిట్లతో 'గోల్డెన్? లెగ్ అని పేరు తెచ్చుకుంది. సినిమా ఏదైనా ఈ బ్యూటీ ఉంటే చాలు బాక్సాఫీస్? వద్ద కాసుల పంటే. కథల ఎంపికలో జాగ్రత్తవహిస్తున్న ఈ బ్యూటీ అటు కోలీవుడ్‌లోనూ ఇటు టాలీవుడ్?లోనూ స్టార్ హీరోల సరసన ఛాన్స్ కొట్టేస్తూ దూసుకుపోతోంది. ప్రస్తుతం భారీ డిమాండ్ ఉన్న భామల్లో ఒకరైన ఈ బ్యూటీ లైనప్? చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే!ఎందుకంటే రాబోయే నాలుగు నెలల్లోనే ఆమె నటిస్తున్న నాలుగు భారీ సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. ఒక్కో నెలకు ఒక్కో బిగ్ రిఇది సాధారణ విషయం కాదు, సూపర్ స్టార్‌డమ్‌కు సంకేతం! ఇంతకీ అంత డిమాండ్ ఉన్న హీరోయిన్ ఎవరు ఏంటా సినిమాలుమాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయికి.ఈ లక్కీ బ్యూటీ మరెవరో కాదు.. సంయుక్తా మేనన్! కేరళలో జన్మించి మలయాళంలో డెబ్యూ చేసిన ఈ బ్యూటీ, తర్వాత తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో సెటిల్ అయింది. తెలుగులో 'బింబిసార','సర్', 'విరూపాక్ష'.. గ్లామర్‌తో పాటు ఎమోషనల్ డెప్త్ ఇచ్చాయి. ఇప్పుడు ఆమె బిజీ షెడ్యూల్ మామూలుగా లేదు.. డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు ఆమె డేట్ల కోసం తిరుగుతున్నారు. ఈ నాలుగు రిలీజ్‌లు ఆమె కెరీర్‌ను మరింత హైట్స్‌కు చేర్చుతాయని ఇండస్ట్రీ టాక్?.మాలీవుడ్? నుంచి పాన్ ఇండియా లెవెల్‌కు ఎదిగిన సంయుక్తఇప్పుడు తెలుగు, హిందీ ప్రేక్షకులను కూడా తన వైపు తిప్పుకుంది. ఆమె గ్లామర్, యాక్టింగ్, డాన్స్%ౌ% అన్నీ కలిసి ఒక పర్ఫెక్ట్ ప్యాకేజీ. ఇప్పుడు ఆమె వరుస బ్లాక్‌బస్టర్లతో థియేటర్లను షేక్ చేయడానికి రెడీ అయిపోయింది.ప్రస్తుతం సంయుక్త ఫుల్ ఫామ్‌లో ఉంది. ఈ ఏడాది చివర్లోనే ఆమె సినిమా రన్? మొదలవుతుంది. డిసెంబర్ 5, 2025న 'అఖండ 2' రిలీజ్ కానుంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో ఈ మాస్ యాక్షన్ ఎపిక్ కోసం బాలయ్య అభిమానులను ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంయుక్త ఇందులో లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇక వచ్చే ఏడాది సంయుక్త వరుసగా రెండు సినిమాలతో డబుల్ డోస్ ఇవ్వనుంది. మొదటిది 'స్వయంభు' %-% నిఖిల్ సిద్ధార్థ్ సరసన సంయుక్త రొమాన్స్ ట్రాక్‌లో కనిపించబోతోంది.ఫిబ్రవరి 13, 2026న వస్తున్న ఈ లవ్ స్టోరీలో సంయుక్త ఇప్పటివరకు టచ్? చేయని జానర్లో కనిపించనుందని టాక్?. అంతేకాదు, చాలా కాలంగా వాయిదా పడిన 'నారి నారి నడుమ మురారి' కూడా ఫిబ్రవరిలోనే రిలీజ్ కానుందట. అంతేకాదు, ఏప్రిల్ 2026లో సంయుక్త మొదటి హిందీ సినిమా కూడా రిలీజ్? కానుందట. ఈ నాలుగు సినిమాల రిలీజ్? తర్వాత సంయుక్త మరింత బిజీ అవుతుందని టాలీవుడ్? టాక్?. అదెంతవరకు నిజమవుతుందో చూడాలి మరి!

# సినిమాల్లోనే కాదు మార్షల్ ఆర్ట్స్‌లోనూ దుమ్మురేపుతున్న భామ



సినీ సెలబ్రిటీలు కేవలం నటనలోనే కాదు.. తమ ప్రతిభను ఇతర రంగాల్లోనూ కనబరుస్తూ ఉంటారు.. కొంతమంది స్పోర్ట్స్ లో మరికొంతమంది పెయింటింగ్, ఇంకొంతమంది రేసింగ్ ఇలా రాణిస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్.. మనదగ్గర ఉన్న హీరోయిన్స్ లో చాలా మంది మల్టీ టాలెంటడ్ ముద్దుగుమ్మలు ఉన్నారు వారిలో పై ఫొటోలో కనిపిస్తున్న నటి ఒకరు. సినీ సెలబ్రెటీలు కేవలం నటనలోనే కాదు.. తమ ప్రతిభను ఇతర రంగాల్లోనూ కనబరుస్తూ ఉంటారు.. కొంతమంది స్పోర్ట్స్ లో మరికొంతమంది పెయింటింగ్, ఇంకొంతమంది రేసింగ్ ఇలా రాణిస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్.. మనదగ్గర ఉన్న హీరోయిన్స్ లో చాలా మంది మల్టీ టాలెంటడ్ ముద్దుగుమ్మలు ఉన్నారు వారిలో పై ఫొటోలో కనిపిస్తున్న నటి ఒకరు. తన అందంతో అభినయంతో ప్రేక్షకులను మెప్పించే ఈ చిన్నది. సినీ సెలబ్రెటీలు కేవలం నటనలోనే కాదు.. తమ ప్రతిభను ఇతర రంగాల్లోనూ కనబరుస్తూ ఉంటారు.. కొంతమంది స్పోర్ట్స్ లో మరికొంతమంది పెయింటింగ్, ఇంకొంతమంది రేసింగ్ ఇలా రాణిస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్.. మనదగ్గర ఉన్న హీరోయిన్స్ లో చాలా మంది మల్టీ టాలెంటడ్ ముద్దుగుమ్మలు ఉన్నారు వారిలో పై ఫొటోలో కనిపిస్తున్న నటి ఒకరు. తన అందంతో అభినయంతో ప్రేక్షకులను మెప్పించే ఈ చిన్నది.మరో రంగంలోనూ తన ప్రతిభను చాటుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ మార్షల్ ఆర్ట్స్ లో తోపు ఆమె.. అలాగే బాక్సింగ్ లోనూ నైపుణ్యంలో టాప్. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? చేసింది తక్కువ సినిమాలే కానీ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?మరో రంగంలోనూ తన ప్రతిభను చాటుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ మార్షల్ ఆర్ట్స్ లో తోపు ఆమె.. అలాగే బాక్సింగ్ లోనూ నైపుణ్యంలో టాప్. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? చేసింది తక్కువ సినిమాలే కానీ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?ఆమె ఎవరో కాదు.. అందాల భామ రితిక సింగ్.. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది వయ్యారి భామ రితిక సింగ్. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమానే అయినా.. ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది రితిక.ఆమె ఎవరో కాదు.. అందాల భామ రితిక సింగ్.. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది వయ్యారి భామ రితిక సింగ్. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమానే అయినా.. ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది రితిక. ఇక అందాల భామ రితికా సింగ్ 16 డిసెంబర్ 1994న ముంబైలో జన్మించింది.. రితిక నటి మాత్రమే కాదు ఆమె గొప్ప మార్షల్ ఆర్టిస్ట్ కూడా.. చిన్నప్పటి నుంచి ఈ ముద్దుగుమ్మకు క్రీడలంటే మక్కువ ఎక్కువ. అంతే కాదు ఆమె బాక్సర్ కూడా. ఇక అందాల భామ రితికా సింగ్ 16 డిసెంబర్ 1994న ముంబైలో జన్మించింది.. రితిక నటి మాత్రమే కాదు ఆమె గొప్ప మార్షల్ ఆర్టిస్ట్ కూడా.. చిన్నప్పటి నుంచి ఈ ముద్దుగుమ్మకు క్రీడలంటే మక్కువ ఎక్కువ. అంతే కాదు ఆమె బాక్సర్ కూడా.2009లో ఆసియా ఇండోర్ గేమ్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. అలాగే సూపర్ ఫైట్ లీగ్‌ను గెలిచింది. దీని తరువాత, ఆమె సుధా కొంగర దర్శకత్వం వహించిన "ఇరుతి చూడ్" చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడంతో నటిగా అరంగేట్రం చేసింది. అదే సినిమా గురు టైటిల్ తో తెలుగులో రీమేక్ అయ్యింది. మొదట్లో నటనపై ఆసక్తి లేని రితిక తన మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది2009లో ఆసియా ఇండోర్ గేమ్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. అలాగే సూపర్ ఫైట్ లీగ్‌ను గెలిచింది. దీని తరువాత, ఆమె సుధా కొంగర దర్శకత్వం వహించిన "ఇరుతి చూడ్" చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడంతో నటిగా అరంగేట్రం చేసింది. అదే సినిమా గురు టైటిల్ తో తెలుగులో రీమేక్ అయ్యింది. మొదట్లో నటనపై లేని రితిక తన మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది

# బిగ్ బాస్ లిలో సరదా సన్నివేశాలు



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో 81వ రోజు ఎపిసోడ్ పూర్తిగా వినోదాత్మకంగా సాగింది. మాజీ కంటెస్టెంట్లు వరుసగా హౌస్‌లోకి ఎంట్రీ ఇస్తూ, హౌస్‌మేట్స్‌తో కలిసి టాస్కులు, సరదా సన్నివేశాలతో ఎపిసోడ్‌కి రంగులద్దారు. మొదటగా యావర్ హౌస్‌లోకి అడుగుపెట్టాడు. రాగానే తనూజతో ఫ్లర్టింగ్ చేస్తూ హౌస్‌ను నవ్వులతో నింపాడు. యానిమల్ మూవీ నుంచి 'ఎవరెవరో' పాట ప్లే అవుతుండగా తనూజకు రొమాంటిక్ స్టైల్‌లో ప్రపోజ్ చేయడం హైలైట్‌గా నిలిచింది. యావర్‌కు ఇచ్చిన టాస్క్‌లో ఇమ్మాన్యుయేల్‌ను పోటీదారుడిగా ఎంచుకోగా, చివరికి ఇమ్మాన్యుయేల్ విజయం సాధించాడు.ఇదిలా ఉండగా, హౌస్‌లో కొంతసేపు టెన్షన్ వాతావరణం నెలకొంది. భరణి తన మెడిసిన్స్ కనిపించడం లేదంటూ కెప్టెన్ రీతూకి కంప్లైంట్ చేశాడు.ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న రీతూ, హౌస్‌మేట్స్‌ను అలర్ట్ చేసింది. చివరకు ఆ మెడిసిన్స్ సంజన దగ్గర ఉన్నట్లు తెలిసి, పరిస్థితి మరింత తీవ్రం కాకముందే ఆమె వాటిని తిరిగి ఇచ్చేసింది.ఈ చర్చలో దివ్య మధ్యలో మాట్లాడడం భరణికి నచ్చకపోవడంతో ఇద్దరి మధ్య ఘర్షణ తలెత్తి పెద్ద వాదనగా మారింది.తర్వాత హౌస్‌లోకి శోభా శెట్టి ఎంట్రీ ఇచ్చింది. ఆమె రాగానే ఇమ్మాన్యుయేల్ సరదాగా జోకులు వేస్తూ హౌస్‌లో నవ్వులు పంచాడు. శోభా తనకి పోటీగా దివ్యను ఎంచుకోగా, టాస్క్‌లో దివ్య విజయం సాధించింది. తర్వాత సోహైల్ ఎనర్జిటిక్ ఎంట్రీ హౌస్‌లో మరోసారి ఉత్సాహాన్ని నింపింది. హౌస్‌మేట్స్ కోసం చికెన్, పాలు, కాఫీ తన తరహాలోనే మొదట ఫోటోల్నే పంపి ఆటపట్టించాడు. అనంతరం నిజంగానే హౌస్‌కు ఫుడ్ ఐటమ్స్ పంపించాడు.సోహైల్‌తో జరిగిన టాస్క్‌లో సంజన, రీతూ ఇద్దరూ విజయం సాధించారు. ఇంతలో చివరి కెప్టెన్సీ రేస్‌కు కంటెండర్లుగా కళ్యాణ్, పవన్, ఇమ్మాన్యుయేల్, దివ్య, సంజన, రీతూ అర్హత సాధించారు. వారిని బిగ్ బాస్ ప్రశంసిస్తూ అభినందనలు తెలిపాడు. 81వ రోజు ఎపిసోడ్ మొత్తం సస్పెన్స్, ఫన్, వాదోపవాదాలతో ప్రేక్షకులను బాగా అలరించింది. మరి చివరి కెప్టెన్ ఎవరు అవుతారు అనే ఆసక్తి అందరిలో ఉంది. బిగ్ బాస్ సీజన్ 9 చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో ప్రేక్షకులకి మంచి వినోదం పంచే ప్లాన్స్ చేస్తున్నారు నిర్వాహకులు..

# జిగ్రీస్‌తో కొత్త ఉత్సాహం

'జిగ్రీస్' సినిమాలో తాను పోషించిన పాత్రతో యూత్ బాగా కనెక్ట్ అవుతున్నారని చెప్పారు చిత్ర హీరో కృష్ణ బూరుగుల. ఇటీవలే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా కృష్ణ బూరుగుల మాట్లాడుతూ 'షార్ట్‌ఫిల్మ్ చేసిన అనుభవంతో యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నా. అనంతరం ఇండస్ట్రీలోకి వచ్చాను. రాజమౌళి 'ఆర్ఆర్ఆర్' సినిమాలో చిన్న రోల్ చేశాను. కానీ అది ఎడిటింగ్‌లో పోయింది. అవకాశం మిస్సయినా ఆ సినిమాలో నటించడం నాకు ధైర్యాన్నిచ్చింది' అన్నారు.మానాన్న నక్సలైట్, కృష్ణమ్మ వంటి చిత్రాలతో పాటు 'ఏటీఎం' వెబ్‌సిరీస్ నటుడిగా తనకు గుర్తింపును తీసుకొచ్చాయని, ఇక 'జిగ్రీస్' సినిమా కెరీర్‌కు కొత్త ఉత్సాహాన్నిచ్చిందని ఆయన తెలిపారు. "జిగ్రీస్' నా రియల్‌లైఫ్‌కు భిన్నమైన పాత్ర. పాత్రకు తగ్గట్లు నా లుక్ మార్చుకున్నా. ఈ సినిమా బాగుందని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మెచ్చుకున్నారు. యూత్ నా క్యారెక్టర్‌తో కనెక్ట్ అయ్యారు. ఏ సినిమా చేసినా నా పాత్రలో కొత్తదనం ఉండాలని కోరుకుంటా' అని కృష్ణ బూరుగుల పేర్కొన్నారు



Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com